VISALAANDHRA Phone 5301 ఉదయం ★ Regd No. H. 201

విశాలాంధ్ర

"విశాలాంధ్ర" చందా వివరాలు
దినపత్రిక 12 పైసలు, ఆదివారం నంచిక 15 పైసలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరానికి	రు. 44–00	రు. 58–00
6 నెలలకు	22–00	29–00
3 నెలలకు	11–25	14–50
నెలకు	3–75	5–00

నంపుటి 19 నంచిక 70] విజయవాడ 30—5—1969 శుక్రవారం [6 పేజీలు 12 పై.

వివాహాది శుభకార్యములకు పలుచు పట్టుచీరలకు
మెహర్ క్లాత్ షాప్
విజయవాడ-2
పా. మాజేటి రామమోహనరావు & కం.
ఫోన్ నెం. 4134 & 5948

ఫెడరల్ వ్యవస్థలో చిన్న రాష్ట్రాలకు భవిష్యత్తు పూజ్యం

రాష్ట్ర విభజనవల్ల రాగల విషఫలితాలను వివరిస్తూ అధికారపత్రం

న్యూఢిల్లీ, మే 28

ఫెడరల్ వ్యవస్థలో, పెద్దరాష్ట్రాలు ఇతోధిక పాత్ర నిర్వహించవలసి ఉంటుందనే ఆలోచన బలపడుతున్న నేటి రాజకీయ పరిస్థితులలో, చిన్న రాష్ట్రాలకు ఎట్టి ప్రాధాన్యం లేదనీ, కనుక ఆంధ్రప్రదేశ్ సమైక్యంగా ఉన్నప్పుడే తెలంగాణా వంటి వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి సాధ్యమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచారశాఖ విడుదల చేసిన పత్రం స్పష్టం చేసింది.

తమ తమ రాష్ట్రాలు విశిష్టవంతం కావాలని ప్రజలు వాంఛిస్తున్నారు. ఈ వాంఛ అత్యధిక సంఖ్యలో రాష్ట్రాలను ఏర్పరచినందువల్ల నెరవేరదు.

"మనం ఐక్యంగా ఉండాలి" అనుపేరుతో వెలువడిన 25 పేజీల పుస్తకంలో ప్రత్యేక తెలంగాణా వాదులు కోరుతున్న రాష్ట్ర విభజనకు వ్యతిరేకంగా, రాజకీయంగానే కాకుండా, ఆర్థికంగాను, సాంస్కృతికంగాను, చారిత్రకంగాను వాదనలు పొందుపరచబడ్డాయి.

ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాల్లో సమతూకం తొలగిపోతే, ఒక ప్రాంతంపై మరొక ప్రాంతం ఆధారపడి వుంటుందనీ, అందుచేత ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర సమైక్యత అత్యంత అవసరమనీ రాష్ట్రవిభజన తెలియచేసింది.

తెలుగు మాట్లాడే ప్రజలు క్రీస్తు పూర్వం మూడవ శతాబ్దంనుండీ 17 వ శతాబ్దం ప్రారంభం వరకు, ఒకటిగా ఉన్నారనీ తన రాజధానిలో ప్రాచ్యవాదులను అట్టే వుంచేందుకు గాను, సలాబత్‌జంగ్ శ్రీకాకుళం నుండి కృష్ణాజిల్లా వరకు కోస్తాజిల్లాలను ఫ్రెంచివారికి యిచ్చివేశాడని పత్రం తెలియజేసింది. 1800 సంవత్సరంలో మాత్రమే రాయలసీమజిల్లాలను బ్రిటన్‌కు నిజాం యిచ్చివేశాడు.

కేవలం విదేశీ పాలన క్రింద మాత్రమే తెలుగు ప్రజలు కృత్రిమంగా విభజింపబడ్డారని ఆ పుస్తకంలో పేర్కొన్నారు.

అనేక రాజకీయ పరిణామాలు సంభవించినప్పటికీ, తెలుగు ప్రజలు తమ సాంస్కృతిక ఐక్యత విచ్ఛిన్నం కాకుండా నిలబెట్టుకున్నారు.

దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడుతూనే తెలుగువజల సమైక్యతకోసం పోరాటం జరిపారు. 1956 లో ఆంధ్రప్రదేశ్ అవతరణ ఆంధ్ర ప్రజల చిరకాల వాంఛ ఫలితమే.

రాష్ట్రంలోలబించేవనరులను గరిష్టస్థాయిలో వినియోగించు కోవాలంటే ఒక సమైక్య రాష్ట్రంలో మాత్రమే సాధ్యమయే విధంగా ప్రకృతిసంపద రాష్ట్రం అంతటా సంపిణీ అయివుంది.

కృష్ణా, గోదావరి నదీజలాల పూర్తి వినియోగం రాష్ట్రంలోని ఉభయప్రాంతాలకు సంబంధించిన సమష్టి అంశం.

తెలుగు భాష మాట్లాడే ప్రాంతంలో ఆ నదులు రెండూ అంతర్రాష్ట్రీయ నదులు అయితే, ప్రతిష్టంభన, విరోధ, చిరకాలవైపల్యం తప్ప మరేమీ జరగదు.

విద్వేషంతో కప్పు మూసుకుపోయి, మూర్ఛపోయిన స్థితిలో తెలంగాణా ఏర్పడితే అంతకంటే ఘోరం మరొకటుండదు. అట్టి ప్రత్యేక తెలంగాణాకు సముద్రరేవు సౌకర్యాలు వుండవు.

అంతర్జాతీయ వాణిజ్యానికి సౌకర్యాలు లేకుండా ఏ ఆధునిక దేశం పూర్తిగా పారిశ్రామికాభివృద్ధి సాధించలేదు.

ఇటీవల మాత్రమే అంతరంగిక రాజకీయ స్థిరత్వంపై ఆధారపడి రాష్ట్ర పారిశ్రామికీకరణకు అవసరమైన వాతావరణాన్ని సృష్టించుకోగలిగింది. జాతీయ వ్యవహారాల్లో రాష్ట్ర ప్రాముఖ్యతను అభివృద్ధి పరచుకోగలిగాం. అంతే కాక, రాష్ట్రాల కవసరమైన ప్రాతినిధికను కూడా సంతృప్తి పరచుకున్నాం.

పరిశ్రమల స్థాపనకు మనం జరుపుతున్న కృషి త్వరలోనే ఫలప్రదమయే సూచనలు కానవస్తున్నాయి.

ఇటువంటి ప్రత్యేక పరిస్థితుల్లో, రాష్ట్రం విచ్ఛిన్నమైపోతే, ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన నాటినుండీ యింతవరకు నిర్మించుకుంటూ వచ్చినపారిశ్రామికాభివృద్ధికి చెందినఅన్నిఅశలు బూడిదపాలై పోతాయి. దీర్ఘ కాలం ఆహార కొరత కొనసాగే ఏ రాష్ట్రం పారిశ్రామిక ప్రాతినిధికను నిర్మించే ఆశలేదు. ఆంధ్రప్రదేశ్‌లోని తెలంగాణా, తటిదర కొరత ప్రాంతాలు, మొత్తంపైన మిగులు రాష్ట్రం అయినందువల్ల రక్షింప బడుతున్నాయి.

'తెలంగాణా కాంగ్రెసు కమిటీకి స్వతంత్ర ప్రతిపత్తి యివ్వాలి'

శ్రీ చొక్కారావు విజ్ఞప్తి

హైదరాబాదు, మే 28

తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెసు కమిటీకి జూన్ రోజుల స్వతంత్ర కమిటీకి తెలంగాణా ప్రాంతీయ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ జి. చొక్కారావు విజ్ఞప్తి చేశారు. ప్రత్యేక తెలంగాణా కాంగ్రెసు కమిటీని రూపొందించేందుకు జూన్ 1 న తెలంగాణా కాంగ్రెసు కార్యకర్తల సదస్సు జరుపబడుతుందని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ విజలింగంగారికి ఒక లేఖ వ్రాశారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం అరుగురు శాసన సభ్యులను 3 సంవత్సరాలపాటు కాంగ్రెసు నుండి తొలగిస్తూ తీసుకున్న తర్యను ఆయన విమర్శించారు. ప్రత్యేక తెలంగాణా ఉద్యమంతో అనేకులు కాంగ్రెస్ వాదులు, శాసనసభ్యులు సహకరిస్తుండగా, యిటువంటి దర్య తీసుకోడం మంచిది కాదని ముఖ్యమంత్రికి ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షునికి చేసిన విజ్ఞప్తి విఫలమైందనిఆయన అన్నారు.

ప్రయాణికుల సాహసం

ఆర్. టి. సి. బస్సుకు నిప్పుపెట్టకుండా దుండగులకు ప్రతిఘటన

హైదరాబాదు, మే 28

భద్రాచలం నుండి తిప్పర్తిమీదుగా తిరిగి వస్తున్న ఆర్. టి. సి. బస్సుకు, నల్లగొండ సమీపంలో మే 21 వ తేదీ రాత్రి కొందరు దుండగులు నిప్పుపెట్టగా, అది అంటుకుపోకుండా ప్రయాణీకులు సకాలంలో కాపాడారు. ఫలితంగా ఏ మాత్రం నష్టం సంభవించకుండానే, బస్సు గమ్యస్థానానికి చేరుకుంది. ప్రయాణీకులు ధైర్యంతో దుండగులను ఎదుర్కోడానికి ప్రయత్నించగా, వారు కాలికి బుద్ధి చెప్పారు.

అదే రోజు రాత్రి హరిజనా మీదుగా నాగార్జునసాగర్‌నుండి వస్తున్న బస్సును నల్లగొండ సమీపంలో దుండగులు రాళ్ళువేసి ఆపుచేయడానికిప్రయత్నించగా ప్రయాణీకులు బస్సునుండిదిగి, దుండగులను పట్టుకోడానికి తరుముకు వెళ్ళారు. ఆ విధంగా బస్సును దుండగులు నిప్పుపెట్టకుండా కాపాడారు.

కామారెడ్డి స్టేషన్ ధ్వంసం

తెలంగాణా వాదులచే

హైదరాబాద్, మే 29

నిజామాబాద్-నిజామాబాద్ రైల్వే రైలు లోని కామారెడ్డి- ఉప్పలవాయి స్టేషన్లమధ్య వున్న రైల్వే స్టేషన్లకు తెలంగాణా ఆందోళనకారులు నిప్పుపెట్టారు. స్టేషన్లను నాశనం చేశారు. ప్రజా సమితి రైల్వేమన్ శ్రీ చెన్నారెడ్డిమిలాద్ ఉన్ నబిపండుగసందర్భంగా ఉద్యమాన్ని ఒక రోజుపాటు వాయిదా వేయ

(మిగతా 2 వ పేజీలో)

మార్క్సిస్టుపార్టీ నిరంకుశ విధానం

కేరళ పరిశ్రమలమంత్రి శ్రీ థామస్ విమర్శ

తిరువనంతపురం, మే 29

బాలకాలంక్రితం మంత్రివర్గానికి సమర్పించిన తన జపాన్ పర్యటన వివేదికను కేరళ ఐక్యసంఘటన భాగస్వామిఅయిన మార్క్సిస్టుపార్టీ త్రొక్కివేయబడుతున్నదని కమ్యూనిస్టుపార్టీకి చెందిన కేరళ పరిశ్రమల శాఖామంత్రి శ్రీ టి. వి. థామస్ నేడు విమర్శించారు.

కాలికట్ ప్రాంతంలోవున్న యినుపఖనిజ నిధులను లాభపాటిగా వినియోగించుకోవటంపై శ్రీ థామస్ నివేదికను సమర్పించారు. నివేదికను త్రొక్కివేయడమే గాకుండా మార్క్సిస్టు పార్టీ అబద్ధాలతో తనకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నదని శ్రీ థామస్ అన్నారు.

దర్యకు తన వివేదికను తీసుకోక తనకు వ్యతిరేకంగా మార్క్సిస్టుపార్టీ ప్రచారాన్ని కొనసాగించనట్లయితే, రహస్య వివేదిక అయినప్పటికీ దానిని ప్రచురించవలసి వస్తుందని శ్రీ థామస్ హెచ్చరించారు.

పెట్టుబడిదారుల దోపిడికి అవకాశం యిచ్చే విధంగా జపాన్‌కు చెందిన పారిశ్రామిక సంస్థ సహకారంతో పరిశ్రమలను నెలకొల్పవలసిందిగా మంత్రివర్గానికి ఒక ప్రతిపాదనను సమర్పించానని యిటీవల మార్క్సిస్టుపార్టీ పొలిట్ బ్యూరో చేసిన విమర్శను శ్రీ థామస్ త్రోసిపుచ్చారు. అటువంటి ప్రతిపాదనను తాను చేయలేదని ఆయన అన్నారు.

కొచ్చిన్ షిప్‌యార్డు నిర్మాణాన్ని కేంద్ర ప్రభుత్వం జపాన్‌కు చెందిన పారిశ్రామిక సంస్థకు అప్పగించి నందువలన కొన్ని అనుబంధ పరిశ్రమలను స్థాపించటంలో పారిశ్రా

[మిగతా 2 వ పేజీలో]

అధిక సంతానం కాదు అధిక సంపద

భారత స్త్రీలకు సుఖాడియా సూతన నినాదం

జైపూర్, మే 29

అధిక సంతానోత్పత్తి కాక, అధిక సంపదను ఉత్పత్తి చెయ్యవలసిందిగా స్త్రీలు తమ భర్తలను సలహాయివ్వాలని రాజస్థాన్ ముఖ్యమంత్రి బిల్లా శ్రీకాకు నిన్న సలహా యిచ్చారు.

దుర్గాపూరుజిల్లాలోని పిపల్యారాలో జరిగిన ఆదివాసుల బ్రహ్మాండమైనసమావేశంలో ప్రసంగిస్తూ యీ నినాదం మిచ్చారు.

ఈ వివాదం యావద్భారత దేశంలోనూ మార్మోగాలనీ, యీ కొత్త ఉద్యమానికి బిల్లా శ్రీకు మార్గదర్శకత్వం వహించాలనీ శ్రీ సుఖాడియా సూచించారు.

భార్యపై కోపంతో బిడ్డల్ని చంపి, తనూ చచ్చిన ఘటనలు

నేరం, మే 29

నేరం జిల్లాకాలోని ఒక గ్రామంలో తన భార్యతో కలహించిన ఒక వ్యక్తి ఆమెపై పగ సాధించడానికై తన నలుగురు బిడ్డలకూ విషాహారంపెట్టి, అటు తర్వాత తానూ కొంతతిన్నాడు.

బిడ్డలు మంగళవారం చనిపోగా, 45 సంవత్సరాల వయస్సు గల అనే ఆ వ్యక్తి బుధవారం నాడు అనుమానాస్పదంగా మరణించాడు.

ఈ ఘోరం జరిగిన తరుణంలో భార్య గ్రామంలో లేదని తెలుస్తోంది.

అగ్నిపర్వతాలతో లోయలతోకూడిన చంద్రోపరితలం

అంతరిక్ష కేంద్రం(హ్యూస్టన్), మే 29

వచ్చే జూలైలో అపోలో-11 దిగనున్న చంద్రోపరితల భాగం కొంతవరకు సమతలంగా నేవున్నట్లు, దాని ప్రక్కనే అగ్నిపర్వత శిఖర స్థమైన చిన్నచిన్న పిలాలున్నట్లు అపోలో-10 యాత్రికులు పేకరించిన ఫొటోలనుబట్టి తెలుస్తోంది. దానికికొంతదూరంలో లోతైన లోయకూడా వుంది.

అపోలో 11 జూలైమాసంలో చంద్రగ్రహ తూర్పుభాగంలో దిగుతుంది. చంద్రుని ఫొటోలో బ్రహ్మాండమైన పర్వతం కూడ కానవస్తోంది.

కాస్మాస్ 284 ప్రయోగం

సోవియట్ యూనియన్‌చే

మాస్కో, మే 29

సోవియట్ యూనియన్ చోదకులు లేని అంతరిక్ష నౌక కాస్మాస్-284 ను నేడు ప్రయోగించింది.

ఈ కొత్త కాస్మాస్ ప్రయోగ లక్ష్యమేమిటో సోవియట్ తెలుపలేదు.

భారత్-పాక్ సంబంధాల మెరుగుదలకై కోసిగిన్ కృషి

[మసూద్ అలీఖాన్ - మాస్కో విలేకరి]

మాస్కో, మే 29

భారత - పాకిస్తాన్ సంబంధాలలో తాష్కెంట్ సద్భావాన్ని పునరుద్ధరించేందుకు సోవియట్ ప్రధాని కోసిగిన్ నూతన ప్రయత్నాలు చేయవచ్చునని తెలుస్తున్నది.

సోవియట్ ప్రధాని కోసిగిన్ రేపురావల్సిండి వెళ్ళిన తరువాత ఈ ప్రయత్నాలు ప్రారంభింపవచ్చునని తెలుస్తుంది. సోవియట్ ప్రధాని పాకిస్తాన్ పర్యటన వార్తను నేడు "ప్రావ్దా" ప్రముఖంగా ప్రకటించింది.

కోసిగిన్ యింతకు పూర్వమే భారత్, అఫ్ఘనిస్థాన్‌లలో పర్యటించారు. భారత్-పాక్ సంబంధాల మెరుగుదలకు సోవియట్ ప్రధాని రావల్సిండి పర్యటన ఒక మలుపు కాగలదని యిక్కడ పరిశీలకులు భావిస్తున్నారు. పాకిస్తాన్‌పై సోవియట్ ప్రభావం ఆసియా ప్రాంతంలో స్థిరత్వానికి ఒక అవకాశం కాగలదని దౌత్య వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

భారత్, అఫ్ఘనిస్థాన్‌ల పర్యటన సందర్భంగా పాకిస్తాన్‌కు సోవియట్ ఆయుధాల సరఫరాపైవ్రేర్పడిన దురాభిప్రాయాలను తొలగించేందుకు ప్రయత్నించారు.

పాకిస్తాన్ అధ్యక్షుడు యాహ్యాఖాన్ ఆహ్వానంపైసోవియట్ ప్రధానిజరిపే అధికారయుత సుహృద్భావ పర్యటన ఉపఖండంలో శాంతి, భద్రతలు పరిరక్షించటంలో సోవియట్ యూనియన్ కున్నఆకాంక్ష వెల్లడవుతుంది.

ప్రస్తుతపరిస్థితిలో యాహ్యాఖాన్ ప్రభుత్వం కన్న ప్రత్యామ్నాయం ఏమీలేదని సోవియట్ పరిశీలకులు భావిస్తున్నారు. ప్రజాస్వామ్యంగల ప్రజాతంత్ర కోర్కెలను అప్రతిష్టపాలు చేసేందుకు మితవాద అభివృద్ధి తీరోధకశక్తులు, పెకింగ్ అనుకూల వాదులు పాకిస్తాన్ ప్రజాతంత్రవెల్లువనుల ఆరాటక శక్తుల వైపుకు మళ్ళించారు.

పాకిస్తాన్‌లో స్థిరత్వంఏర్పడేందుకుకొంత సమయం కావలసి వుంటుంది. ప్రజాస్వామ్యదిశగా పయనించేందుకు కొత్తపాలకవర్గానికి అన్నిరకాల ప్రోత్సాహం యివ్వవలసి వుం

[మిగతా 2 వ పేజీలో]

ఐ.రా.స. ఆవరణలో గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహననం

ఐ. రా. స, న్యూయార్క్, మే 29

ఐ. రా. స కేంద్ర కార్యాలయావరణలో నేడొక వ్యక్తి ఆత్మహననం చేసుకున్నాడు. ఆ వ్యక్తికి సంబంధించిన ఆనుపానులేవీ యింతవరకు తెలియ రాలేదు.

వెంట్రుకలనుండి వెలలేని ఎరువు

న్యూఢిల్లీ, మే 29

నత్తపులు, మానపుల రోమాలు, ఉన్నిరద్దు శక్తివంతమైన ఎరువులుగా మనలేస్తాయి.

ఉన్ని రద్దునుండి, రోమాలనుండి నత్రజని ఎరువులను తయారుజేసే విధానాన్ని స్థానిక భారత వ్యవసాయ పరిశోధన సమితి రూపొందించింది. ఈ ఎరువుల్లో ఇతర ముడి సరుకులు - కాస్టిక్ సోడా, హైడ్రో క్లోరిక్ యాసిడ్లు.

ఈ ఎరువుల తయారీలో కావలసిన పరికరాల్లా రేకు జల్లెడలు.ప్లాస్టిక్ గుడ్డలుమాత్రమే. 10 టన్నుల ఎరువుల తయారీ కేంద్రానికి పెట్టుబడి రు. 4 వేలు మాత్రమేనిని, టన్ను ఎరువు ఉత్పత్తి ఖర్చు రు. 80 మాత్రమే ననీ ఒక పత్రికా ప్రకటనవల్ల తెలుస్తున్నది.

శరాంపూర్ కాలేజి స్మారక తపాలాబిళ్ల

150 వ వార్షికోత్సవ సందర్భంగా

న్యూ ఢిల్లీ, మే 29

శరాంపూర్ కాలేజి 150 వ వార్షికోత్సవ స్మారక తపాలాబిళ్ళను భారత తంతి తపాలాశాఖ జూన్ 7 వ తేదీన విడుదలచేయనున్నది.

20 పైసల విలువగల ఈ తపాలాబిళ్ళలో కాలేజి ముందుభాగం, ఎడమ పార్శ్వం చిత్రింపబడ్డాయి.

ప్రధాని అష్టసూత్ర పథకానికి హర్షం

హైద్రాబాద్‌లో జరిగిన ఉర్దూ పత్రికా రచయితల సభ తీర్మానం

(విశాలాంధ్ర విలేకరి)

హైద్రాబాద్, మే 29

ప్రధాని సూచించిన అష్టసూత్ర కార్యక్రమాన్ని అమలు జరిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం సత్వరచర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఉర్దూ పత్రికా రచయితల సమాఖ్య నేడొక తీర్మానంలో కోరింది.

సమావేశంలో సమాచార, విద్యాశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు పాల్గొన్నారు. చిన్నపత్రికలు పెద్దపత్రికలు కంటే ప్రశంసనీయమైన రచనలు సాగిస్తున్నాయని, ఆంధ్ర సమైక్యతకు పాటుపడుతున్నాయని శ్రీ నరసింహారావు అన్నారు.

యీ సమావేశం ఆంధ్ర సమైక్యతను ఆకాంక్షించింది. ప్రత్యేక తెలంగాణా వల్ల ఎంతటి విపత్కర పరిస్థితులు సంభవిస్తాయో వూహించిన విధపే యీ పత్రికలు సమైక్యతను కోరుతున్నాయని. ఏమైనా పత్రికలు సమైక్యతను కోరడం హర్షణీయమని ఆయన అన్నారు.

తెలంగాణా ప్రజలు శాంతి సామరస్యాలతో సుఖంగా జీవించే లాగు ప్రయత్నించాలని, రాష్ట్రంలోని ప్రజలందరు సమైక్యతకే పాటు పడాలని సమావేశం నొక్కి వక్కాణించింది.

ఆంధ్ర సమైక్యతను విచ్ఛిన్నం చేసే దుర్యోధనుల పాలిట పడ్డని తెలంగాణా వాదులకు యీ సమావేశం విజ్ఞప్తి చేసింది.

విజయవాడలో ఉష్ణోగ్రత

విజయవాడలో 29 వ తేదీన అత్యధికఉష్ణోగ్రత 103.1 ఫారన్‌హైట్ డిగ్రీలు.

తుపానువల్ల నష్టపోయిన రైతుకు ఎకరాకు రు. 150 అప్పు

ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉందని అవనిగడ్డలో ముఖ్యమంత్రి ప్రకటన

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, మే 29

తుపానువల్ల దెబ్బతిన్న ప్రాంతాలలో ఎకరాకు 150 రూపాయలు చొప్పున రైతుకు అప్పుగా ఇవ్వాలనే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని నేడు అవనిగడ్డలో ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటించారు.

ఈ నెల 27, 28 తేదీలలో గుంటూరు జిల్లా పర్యటన ముగించిన అనంతరం నేడు కృష్ణాజిల్లాలో పరదవల్ల దెబ్బతిన్న ప్రాంతాలను కొన్నింటిని ముఖ్యమంత్రి సందర్శించారు. అయితే ఆయన ముందుగా ప్రకటించిన కార్యక్రమంలో చాలా మార్పులు జరిగాయి. అవనిగడ్డ సినిమా హాలులో జరిగిన సభకు వల్లభనేని రాజా శ్రీ యార్లగడ్డ భవరామప్రసాద్ అధ్యక్షత వహించారు.

ముఖ్యమంత్రి ఆ సందర్భంగా ప్రజల్లో మాట్లాడుతూ, యీమధ్యజిల్లాలో దాదాపు 4 లక్షల ఎకరాల్లో పంట దెబ్బతిందనీ ఆ ప్రాంతాల రైతులకు ఎకరాకు 150 రూపాయలు చొప్పున అప్పు ఇవ్వాలనే ప్రతిపాదన ఉన్నదన్నారు.

తడిసిన వరిధాన్యాన్ని 30 నుండి 35 రూపాయల రేటుకు ఆహార సంస్థ కొనుగోలు చేస్తుందన్నారు.

ఈ తుపాను వీరత్వంలో అధికార అంబనాల ప్రకారం దాదాపు యెయ్యిమంది మరణించారని తెలిపారు.

ఈ ప్రాంతంలో పలువురు అధికారులు, మంత్రులు పర్యటించారన్నారు. కొత్త ప్రాంతాలలోఉన్న పేద కాలనీలకు ప్రత్యేక శ్రద్ధతో సహాయం చేయాల్సిందిగా కలెక్టరును నిపాయ్య చేస్తున్నా నన్నారు. దాదాపు 30 గ్రామాలకు చెందినవారు వివిధ సంఘాలవారు ముఖ్యమంత్రికి మెమోరాండంలు సమర్పించారు.

ముఖ్యమంత్రి నేటి మధ్యాహ్నం 12 గంటలకు గుడివాడ చేరుకున్నారు. అక్కడ నుండి కైకలూరు, ఆలూరులో కొల్లేరుప్రాంతంలో పరదవల్ల దెబ్బతిన్న ప్రాంతాలను సందర్శించారు. కొల్లేరులో మునిగిన్న దాదాపు 100 గ్రామాలనుండి పడవలపై వచ్చినవారు తమ గోడును ముఖ్యమంత్రికి నివేదించుకున్నారు.

వారికి సాధ్యమైనంతవరకూ సహాయం చేస్తానని ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

రు. 50 లక్షల నష్టం

కొల్లేరు ప్రాంతంలో సహకార సమితి క్షేత్ర సంఘాలు 18 లక్షల రూపాయల పెట్టుబడి పెట్టాయి. 90 వేలబస్తాల ధాన్యంపండు పండిన అక్కడ 90 శాతం పంట నీటి పాలైంది. మొత్తం 50 లక్షల రూపాయలు నష్టం జరిగి ఉంటుందని అంచనా.

అనంతరం ముఖ్యమంత్రి కైకలూరులో పలువురు రైతుల నుండి మెమొరాండాలు అందుకొన్నారు.

సుర్రపు దెక్కలబెడద

కొల్లేరు తదితర ముసుగునీటి ప్రాంతాలలో నీటిలో విపరీతంగా గుర్రపుదెక్కలు ఇతర నాచూ పెరిగిపోయింది.

పెదలంక ముసుగుకాల్వకు ఉప్పరగూడెం ప్రాంతంలో ఏటా 40 లేక 50 వేల ఎకరాల పంటకు గుర్రపుదెక్కలవల్ల రిమిషన్ ఇన్సూర్సీ వస్తున్నది.

ఈ ఒక సంవత్సరం పంటను అపించి బదా పరే ఈ ముసికి కాల్వలను బాగు చేయింపజేయాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు.

తుపాన్ బాధితుల చలన చిత్రోత్సవం

శ్రీ అక్కినేనిచే నేడే ప్రారంభం

విజయవాడ, మే 29

నవయుగ పిలిమ్సు, శ్రీ పిలిమ్సు, అనిల్ ప్రభాస్ అధ్యర్యాన సంయుక్తంగా తుపాను బాధితుల సహాయార్థం ఏర్పరచబడిన చలన చిత్రోత్సవానికి మే 30 వ తేదీ సాయంకాలం ఇబ్బుడ లక్ష్మీటాకీస్‌లో శ్రీ అక్కినేని నాగేశ్వరరావు ప్రారంభోత్సవం చేస్తారు.

ఈ ఉత్సవ సభకు శ్రీ పండితారాధ్యుల నాగేశ్వరరావు అధ్యక్షత వహిస్తారు.

గుంటూరు లక్ష్మి పిక్చర్ ప్యాలెస్‌లో మరుసటి రోజు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు చిత్రోత్సవాన్ని ప్రారంభిస్తారు. నర్సాపురం ఆర్. డి. ఓ. శ్రీయుతులు వాని ప్రారంభిస్తారు. చిత్రోత్సవానికి ఎం.వి.రెడ్డి అధ్యక్షత వహిస్తారు.

కేంద్ర రవాణా శాఖామంత్రి శ్రీ కొత్త రఘురామయ్య అధ్యక్షత వహిస్తారు.

భీమవరం వెంకట్రామా టాకీస్‌లో వ.గో. జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ చేగొండి హరిరామ జోగయ్య చిత్రోత్సవాన్ని ప్రారంభిస్తారు నర్సాపురం ఆర్. డి. ఓ. శ్రీయుతులు వాని ప్రారంభిస్తారు. చిత్రోత్సవానికి ఎం.వి.రెడ్డి అధ్యక్షత వహిస్తారు.

జనార్దనపురంలో శిబిరానికి ప్రారంభోత్సవం

గుడివాడకు 3 మైళ్ళ దూరంలో గంగవరపుపురంలో ఆంధ్రా పేపర్ మిల్స్ రాజమండ్రి వారిచే దాదాపు 10 రోజులపాటు నిర్వహించబడే ఒక శిబిరానికి ముఖ్యమంత్రి నేటి సాయంత్రం ప్రారంభోత్సవం చేశారు. ఈ శిబిరంలో చుట్టుపక్కల గ్రామాలలో పరదవల్ల దెబ్బతిన్న 1500 మందికి రోజూ ఆరోగ్యపు పొట్లాలు ఉచితంగా పంచిపెడుతూ ఉచిత ఆరోగ్య సహాయంమూలా ఏర్పాటు చేశారు.

వారు ఇట్టి శిబిరాన్నే గత నాలుగు రోజులుగా పెద్దలంకేశ్వరమూర నిర్వహిస్తున్నారు.

అనంతరం ముఖ్యమంత్రి ఇబ్బు లేరి హనుమాన్ జంక్షన్, గన్నవరం మీదుగా విజయవాడ చేరుకొన్నారు.

సుందరీలాలనపాలాడోండే నమర్పించు శ్రీపాండ్స్ వారి
ఆస్నులు అంతస్నులు
నీకు మేకప్ అమరాలంటే నిర్మలాంగి నీకో- పేరే పౌడరాయె నీలకో? నీకరంతో వరసగా నించుంటే- రాళ్ళూ..ఇసుక- నిమెంటూ..అన్నీ వస్తాయి!


తుపాను బాధితుల సహాయార్థం తెలుగువెలుగు చిత్రోత్సవం నేడే ప్రారంభం
విజయవాడ, గుంటూరులలో ప్రారంభకులు పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావు

విజయవాడ	గుంటూరు	భీమవరం
శ్రీ లక్ష్మీ టాకీస్	శ్రీ లక్ష్మీపిక్చర్ ప్యాలెస్	శ్రీ వెంకట్రామా టాకీస్
సా॥ 6 గంటలకు	రా॥ 8 గంటలకు	
అధ్యక్షులు: శ్రీ పండితారాధ్యుల నాగేశ్వరరావు ఎడిటర్, ఆంధ్రజ్యోతి	అధ్యక్షులు: శ్రీ కొత్త రఘురామయ్య కేంద్ర రవాణా సహకారశాఖామాత్యులు	అధ్యక్షులు: శ్రీ యం. చంద్రశేఖరరావు ఆర్. డి. ఓ. నర్సాపూర్
ప్రారంభకులు: పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావు	అధ్యక్షులు: పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావు	ప్రారంభకులు: శ్రీ చేగొండి హరిరామ జోగయ్య జిల్లా పరిషత్ చైర్మన్ ప.గో.జిల్లా
చిత్రము: అన్నదమ్ములు మిత్రులు	చిత్రము: తోడికోడళ్ళు	చిత్రము: దొంగల్లో దొర
3 ఆటలు	3 ఆటలు	3 ఆటలు

ఇజ్రాయిల్‌కు భారీ నష్టాలు

జోర్డాన్ లోయలో తీవ్ర పోరాటం

అమ్మాన్, మే 29 తెలిపారు.

దక్షిణ జోర్డాన్ లోయలో జోర్డాన్ ఇజ్రాయిల్ దళాల మధ్య నిన్న జరిగిన రెండు సంఘర్షణలలో ఇజ్రాయిల్‌కు భారీ నష్టం జరిగిందని జోర్డానియన్ సైనిక ప్రతినిధి నిన్నటి రాత్రి చెప్పారు.

ఇజ్రాయిల్ టాంకు ఒక సైనిక బుల్‌డోజర్, ఒక సైనిక వాహనాన్ని రెండు మందుగుండు సామగ్రి కేంద్రాలను జోర్డాన్ ఎలాగు నాశనం చేశాయని ఆయన చెప్పాడు.

ముందుగా ఇజ్రాయిల్ మరుతుపాటంతో కాల్పులు ప్రారంభించిందని తర్వాత తమ దళాలు తిరిగి కాల్పులు సాగించాయని ఆయన

సిరియా ఇజ్రాయిల్ మధ్య కాల్పులు

యుద్ధ విరమణ రేఖ వెంబడి 7వ నిమిషాలపాటు సిరియా, ఇజ్రాయిల్ దళాల మధ్య కాల్పులు జరిగినట్లు డెమాస్కస్‌లో సిరియా ప్రతినిధి ఒకరు నిన్న చెప్పారు.

సిరియన్ అగ్రశ్రేణి స్థావరాలపై ఇజ్రాయిల్ దళాలు ముందు కాల్పులు జరిపాయి. సిరియాకు నష్టం యేమీ జరుగలేదు.

మధ్య ఆసియా సమస్య పరిష్కృతికి నిర్దేశక సూత్రాలు

అగ్రరాజ్యాల అంగీకారం

(ఐ. టి. వి) న్యూయార్క్, మే 29

మధ్య ఆసియా సమస్యా పరిష్కారానికి సంబంధించి అగ్రరాజ్యాల చర్చలలో సాధారణ నిర్దేశక సూత్రాలపై అంగీకారం కుదిరినట్లు విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది.

వచ్చే మాసంలో సమర్పించబడనున్న నివేదికలో ఐ. రా. స. ప్రధాన కార్యదర్శి ఉథాంట్ యీ సూత్రాలను తోడించవచ్చునాధారించవచ్చును.

శాంతి ప్రయత్నాలను తిరిగి కొనసాగించే ఈ నివేదికపై ఇజ్రాయిల్ అరబ్ రాజ్యాలు అభిప్రాయాలు తెలుపుకోవ నిందిగా ఐ. రా. స. ప్రతినిధిగున్నార్ జారింగ్‌ను ఆదేశించవలసిందిగా ఉథాంట్‌ను అగ్రరాజ్యాలు కోరవచ్చునని భావించబడుతున్నది.

అగ్రరాజ్యాల కర్తల్లో యింత వరకు సాధించిన పురోగతిని ప్రపంచానికి తెలిపేందుకు వీలుగా ఒక సంయుక్త ప్రకటనను అమెరికా, సోవియట్ యూనియన్, బ్రిటన్, ఫ్రాన్స్ ప్రతినిధులు ఒక ముసాయిదాను తయారుచేస్తున్నట్లు యిక్కడి వర్గాలు తెలుపుతున్నాయి.

వీరు తయారు చేసే నివేదికలో అరబ్ ప్రాంతాల నుండి ఇజ్రాయిల్ సైన్యాలు ఉపసంహరించుకోవాలనటంలాంటి ముఖ్యమైన సమస్యలు నేర్పుతారని తెలుస్తున్నది.

వేసవి కాలంలో వాషింగ్టన్‌లో అమెరికా, సోవియట్ మధ్య ద్వివార్షిక చర్చలు మరింత గణనీయమైన ఫలితాలయితే తమవాత యీ సమస్య పై చర్చించవలగలవని తెలుస్తున్నాయి.

ట్రెయినింగు

విజయవాడ కో-ఆపరేటివ్ ట్రెయినింగు సెంటర్ లిమిటెడ్
విజయవాడ-3

విజయవాడ కో-ఆపరేటివ్ ట్రెయినింగు సెంటరులో 1-7-1969 నుండి 31-5-1970 వరకు సహకార శిక్షణ యివ్వబడును. ఈ క్రింది అర్హతలుగల దరఖాస్తుదారులు దరఖాస్తులను అచ్చు పారములో 25-6-1969 తేదీలోగా శిక్షణ కేంద్రము చేరునట్లు పంపవలెను.

అర్హతలు:- ఎస్. ఎస్. ఎల్. సి. లేదా మెట్రిక్యులేషన్ లేదా 11 వ తరగతి ఉత్తీర్ణులయి, యూనివర్సిటీ ప్రవేశము నిమిత్తము అర్హులైనవారు, లేదా ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమిషను పరీక్షలకు కూర్చొనుటకు తగిన అర్హతలు కలిగిన అభ్యర్థులు. చదువు ఉన్నత విద్యార్హతలు కలిగియున్నవారు మరియు కో-ఆపరేటివ్ సంఘములలోగాని, కనీసము 3 సంవత్సరములు తక్కువ గాకుండా పనిచేసి సర్వీసు కలిగియుండి ఆంధ్రప్రదేశ్ స్టేటు కో-ఆపరేటివ్ యూనియన్ హైదరాబాదు వారిచే కనీస విద్యార్హతల నుండి మినహాయింపబడినవారు, దరఖాస్తులు పంపుకొనవచ్చును.

1969 జులై నెల 1వ తారీఖునకు 18 సంవత్సరములు వయస్సు నిండి యుండవలెను.

ఈ శిక్షణ కేంద్రములో ప్రవేశించుటకు కృష్ణా, గుంటూరు, నెల్లూరు, జిల్లాలలో గల కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకుల ఏరియాలోని కృష్ణా, గుంటూరు, నెల్లూరు జిల్లాలు మరియు పశ్చిమ గోదావరి జిల్లాలోని భీమవరము తాలూకా వారికి మాత్రమే అర్హత కలదు.

1969-70 సంవత్సరములో ఈ శిక్షణ కేంద్రమునందు శిక్షణపొందువారికి ప్రభుత్వ సైపండు యివ్వబడదు.

అచ్చు దరఖాస్తు ఫారములు ఈ క్రింది వారి నుండి మనియార్డరు ద్వారా రూ.3-20 లు చెల్లించిగాని, లేక ప్రతిరోజు ఉదయము 11 గంటల నుండి సాయంత్రము 3 గంటల వరకు స్వయముగా ఆఫీసులో రూ. 3/- లు చెల్లించిగాని పొందవచ్చును. పోస్టలు ఆర్డరు అంగీకరింపబడవు.

యు. వి. నరశింహారావు,
బి. ఏ. బి. యల్.
డిప్యూటీ రిజిస్ట్రారు: ప్రివిపాలు.

చిట్ టెండరు నోటీసు

No. 4396/B1/69

ఈ దిగువ నుపహరించబడిన మార్గములలో పాల సేకరణ కేంద్రములనుండి మిల్కు పౌడరు ఫ్యాక్టరీ విజయవాడకు పాలను రవాణా చేయుటకు పిలువబడిన టెండర్లు కోరబడుచున్నవి.

మార్గముయొక్క వివరములు	పురుగు చెల్లించబడు దూరము
పొట్టిపాడు - ఆతుకూరు - పెద అవుటపల్లి - గన్నవరం - బుద్ధవరం - కేసరపల్లి - విజయవాడ.	37 కి.మీ. పోయివచ్చిన మొత్తము దూరములో సగము మాత్రమే ఇవ్వబడును.

టెండరు ఫారములు, టెండ్రుల్సు, ప్లాంటు మేనేజరు, సంయుక్త పాల సరఫరా సహకార సంఘము, విజయవాడ-1 వారి ఆఫీసులో దరావతు రు. 5-15 (అక్షరాలా ఐదు రూపాయల పదునైదు పైసలు) మాత్రము చెల్లించి పొందవచ్చును.

టెండరు ఫారములు మార్చుకొనుటకు వీలులేదు. వాని కొరకు చెల్లించిన ధరావతు ఎట్టి పరిస్థితులలోను వాపసు యివ్వబడదు.

టెండరు ఫారములోపాటు రు. 1000/- (అక్షరాలా వెయ్యి రూపాయలు) ప్రభుత్వ బాంకులో "రెసిస్టెన్స్ డిపాజిట్లు" క్రింద జమ చేసిన చలాను జతపరచవలెను.

టెండరులను ఎట్టి కారణములు తెలుపకయే రద్దు చేయుటకు ప్లాంటు మేనేజరు అధికారము కలిగి యున్నారు.

1. టెండరు ఫారములు అమ్ముటకు గడువు తేదీ — 16-4-69 సాయంకాలము 5 గంటలవరకు
2. నీటు చేసిన టెండర్లు అందుకొనుటకు గడువు తేదీ — 17-6-69 ఉదయము 11 గంటలవరకు
3. టెండర్లను తెరచుటకు గడువు తేదీ — 17-6-69 సాయంకాలము 5 గంటలవరకు

ప్లాంటు మేనేజరు
సంయుక్త పాల సరఫరా సహకార సంఘము,
విజయవాడ-1.

కామురెడ్డి స్టేషన్ ధ్వంసం

(1 వ పేజీ తరువాయి)

మరి కోసం తెలంగాణా ఆందోళన కారులు అందరు తిరస్కరించి యీ దుష్కార్యాన్ని చేశారు.

కామారెడ్డి స్టేషన్‌కు యీ విషయాన్ని ఒక టెలి గ్రామ్ పంపి తెలిపారు: వార్త అందగానే గార్డుమన్ అక్కడకు వెళ్ళి నిర్ణయం అప్పజేశారు.

ఆంధ్ర శాసనమండలి చీఫ్‌విప్ రాజీనామా

హైదరాబాదు, మే 28

ఆంధ్రప్రదేశ్ శాసన మండలి చీఫ్‌విప్ నేడు తన పదవికి రాజీనామా చేస్తూ ఒక ప్రకటన చేశారు.

శాంతి కాముకులైన నాగార్ కర్నూల్ ప్రజలపై సమైక్యతావాదులు అమానుషత్వం జరిపారని, అందుకు నిరసనగా తాను తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

గత ఐదు సంవత్సరాలుగా రాంచంద్రారెడ్డి చీఫ్‌గా వుంటున్నారు.

గత ఆదివారం సమైక్యతా వాదులు నాగర్ కర్నూలులో జరిపిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి. కొండ్రు తెలంగాణా మంత్రులు ప్రసంగించారు.

ఆ సమావేశ సమయాన 60 మంది గూండాలు సంచారాలకు సమితి అధ్యక్షుని యింటిపై దాడిచేసి, ఆయన పోయినపైన, కార్యపైన చేయ్యి చేసుకున్నారు. దాడిమీద పత్రికా పోతున్న ప్రజాసమితి నాయకులారిని కొట్టి క్రింద్రి లోనేశారని ఆరోపించారు.

రామచంద్రారెడ్డి ప్రజాపరిషత్ నార్ల యిగ్నను లూకీచేసినట్లు ఆరోపించారు. ప్రజాపరిషత్ కామను తరంతెట్టి అనేకమంది విద్యార్థులను కొట్టాడు అని తెలియజేశారు.

శ్రీ రామచంద్రారెడ్డి ప్రత్యేక తెలంగాణా డిమాండ్‌ను బలపరుస్తూన్న విషయం పాఠకులకు విదితమే.

13 అంశాల కార్యక్రమానికి నంబూద్రిపాద్ తిరస్కృతి

అలప్పి, మే 29

కేరళ ఐక్యసంఘటనను పటిష్టవంతం చేయడానికి కమ్యూనిస్టుపార్టీ సూచించిన 13 అంశాల కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ నిన్న ఇక్కడ ఖచ్చితంగా తిరస్కరించారు.

గతంలో ఇక్కడ జరిగిన బహిరంగసభలో శ్రీ నంబూద్రిపాద్ ప్రసంగిస్తూ కమ్యూనిస్టు పార్టీ ఐక్యసంఘటనకు మార్క్సిస్టుపార్టీ బాగా గానే పేర్కొన్నారు.

ప్రస్తుత పరిస్థితులలోయాంత్రీకృత వ్యవసాయానికి మార్క్సిస్టుపార్టీ అంగీకరించదని ఒకవేళ అంగీకరించినా ఒకటో రెండో పెద్దపెద్ద భూస్వాములకు మాత్రమే అది లాభకారిగా వుండగలదన్నారు.

(కమ్యూనిస్టుపార్టీ దూరిందని 13 అంశాల కార్యక్రమంలో యాంత్రీకృత వ్యవసాయం లేదు.)

పరిశ్రమలలో జపాన్ సహకారానికిగాను మార్క్సిస్టుపార్టీ అంగీకరించదన్నారు. ఇలు వంటి ప్రతిపాదనలవల్ల గుత్తపెట్టుబడిదారుల ప్రయోజనాలు మాత్రమే పరిరక్షింపబడతాయన్నారు.

పబ్లిక్ రంగాన్ని అవసరమైతే పోషరిస్తే దేశాల సహకారంతో అభివృద్ధి చేయాలని తన ప్రతిపత్తం భావిస్తోందన్నారు.

రాష్ట్ర పారిశ్రామిక వ్యవస్థ అభివృద్ధికి సోషలిస్టుదేశాలు తమ సహకారం ప్రకటించగా రాష్ట్ర పరిశ్రమల మంత్రి శ్రీ టి. వి. థామస్ (కమ్యూ) తిరస్కరించారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

తన మంత్రి వర్గ సహచరులపై వచ్చిన అవినీతి ఆరోపణలపై విచారణ జరపాలన్న విషయాన్ని కూడా శ్రీ నంబూద్రిపాద్ ప్రస్తావిస్తూ ఈ అవినీతి ఆరోపణలపై ప్రాథమిక సాక్ష్యాధారాలను నిర్ణయించడానికి సమన్వయ కమిటీ తనకు అధికార మిచ్చిందన్నారు.

శాసనమండలిని రద్దుచేసేదిలేదు

శ్రీ వీరేంద్రపాటిల్ ప్రకటన

బెంగుళూరు, మే 29

శ్రీ వీరేంద్ర పాటిల్ నాయకత్వాన మైసూరు మంత్రివర్గం ఏర్పడి నేటికి సంవత్సరమైంది.

ఈ సందర్భంగా పత్రికా విలేకరులతో ముఖ్యమంత్రి శ్రీ పాటిల్ మాట్లాడుతూ గత సంవత్సరం రాష్ట్రాభివృద్ధికి ప్రభుత్వం చేసిన కృషితనకు సంతృప్తి కలిగిందన్నారు. ఇంకా ఎంతో చేయవలసి వుందన్నారు.

రాష్ట్రాభివృద్ధికి అనేక పథకాలను చేపట్టాలని తన మనసులో వుందని, అవన్నీ నెరవేర్చగలమని తానాశిస్తున్నానన్నారు. పటిష్టవంతమైన పరిపాలనను ఏర్పాటు చేయగలమన్నారు.

అక్కడక్కడ చిన్నప్రాంతాలలో మినహా రాష్ట్రంలో మత సామరస్యం వుందని చెప్పారు.

శాసనమండలిని రద్దుచేసే ఆలోచన లేదని కూడా శ్రీ పాటిల్ తెలిపారు. ఆ సభ కొన్ని సమస్యలపై చర్చించి తమకు సలహాలు ఇస్తుందని ఆయన అన్నారు.

కేంద్ర న్యాయ మంత్రి "రోదన"

శ్రీ ఎ. కె. గోపాలన్ విమర్శ

న్యూఢిల్లీ, మే 29

కేరళ ఐక్య సంఘటన ప్రభుత్వంపై కేంద్ర న్యాయశాఖ మంత్రి శ్రీ వి. గోవిందమీనన్ విమర్శ "నిరుత్సాహ పరుచేసే రాజకీయాలనుచు రోదన"అని కేరళ మార్క్సిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ ఎ. కె. గోపాలన్ అభివర్ణించారు.

కేరళ ఐక్యసంఘటనలో విభేదాభిప్రాయాల గురించి రచ్చచేసేముందు తన పార్టీలోని తెలివితక్కువ మిత్రులను గురించి క్రిష్ణమీనన్ ఆలోచించాలని శ్రీ గోపాలన్ నేడిక్కడ పత్రికా గోష్ఠిలో చెప్పాడు.

వచ్చే ఎన్నికలలో కేరళ లో కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారానికి వస్తుందన్న శ్రీ మీనన్ అంచనా కేరళ ప్రజలకు నవ్వు పుట్టిస్తుందన్నారు. ఇటీవల కొచ్చిన్ కార్పొరేషన్ ఎన్నికలలో కాంగ్రెస్, కేరళ కాంగ్రెసుతో ఒప్పందం చేసుకొని పోటీచేసినప్పటికి ఐక్యసంఘటనకు సగానికి పైగా సీట్లు లభించాయన్నారు.

ప్రజాతంత్ర ప్రతిపక్షపార్టీలలో ప్రస్తుతం విభేదాలున్నాయని శ్రీ గోపాలన్ చెప్పారు. రాజకీయ విభేదాలు జరుగుతున్నాయి. అవి రాజకీయ విభేదాలు. అటువంటివి సంభవిస్తుంటాయికూడాను. ప్రజలు జాగ్రత్త. అంతర్జాతీయ సమస్యలను రాజకీయమైన దృష్టితో ఆలోచించడం ఆరోగ్యకరమైన సూచన అన్నారు.

"కమ్యూనిస్టు, మార్క్సిస్టు పార్టీల విలీనం ప్రశ్నే లేదు"

ఇటీవల కలకత్తాలో కమ్యూనిస్టు పార్టీ-మార్క్సిస్టు పార్టీల మధ్య ముగిసిన చర్చలను ప్రస్తావిస్తూ కమ్యూనిస్టు పార్టీ మార్క్సిజం - లెనినిజం సూత్రాల ప్రాతిపదికగాగల పార్టీగా లేదని ఆరోపించారు. ఆ పార్టీ నిజమైన మార్క్సిస్టు-లెనినిస్టు పార్టీ అయేవరకు ఇరు పార్టీల విలీనం ప్రశ్న లేదన్నాడు శ్రీ గోపాలన్.

ఇరు పార్టీల మధ్య ఘర్షణను నివారించడానికి, అటువంటి ఉత్పన్నం కావడానికిగల వాతావరణాన్ని తొలగించడానికి, సిందరోపణలకు స్వస్తి చెప్పడానికి ప్రాధాన్యతనిస్తూ రెండు పార్టీలూ కలకత్తాలో సంయుక్త ప్రకటన విడుదల చేసిన వెంటనే కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఎస్. కె. కృష్ణన్ కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్‌ను మార్క్సిస్టుపార్టీని నిందిస్తూ ప్రకటన చేశారని, అందుకు తాను ఆశ్చర్యపోతున్నానన్నారు.

పౌర విచారణ బిల్లు ప్రస్తుత రూపంలో ఆమోదింపబడితే, అది యావత్తు ప్రభుత్వపరికి దెబ్బ తగులుతుంది. పార్టీలమధ్య, ప్రముఖులమధ్య తగాదాలు, నిందలు తప్ప మరేమీ వుండబోవని ఆయన చెప్పాడు.

రాష్ట్రపతి ఎన్నికకు రాజాజీ సూచన

మద్రాసు, మే 29

రాష్ట్రపతి పదవికి జనరల్ కుమారమంగళాన్నిగాని, హృదయనాథ్ కుంజ్రూను గాని ఎన్నుకోవాలని స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ సి. రాజగోపాలాచారి సూచించారు.

స్వరాజ్య పత్రికలో రాసిన వ్యాసంలో ఆయన పై సూచనచేశారు.

జనరల్ కుమార మంగళాన్ని ఎన్నుకున్నట్లయితే మిలిటరీ హుకుమతర్యలలోపాల్గొనేవారు మానసిక ఆందోళనను గురి కాగలరన్నారు. విచ్ఛిన్నకర శక్తులను అణచివేయుటకు తీసుకొనవలసిన చర్యలను గురించి సరియైన నిర్ణయాలను తీసుకొనుటకు ప్రభుత్వానికి ఆయన తోడ్పడ గలరని రాజాజీ అన్నారు.

శ్రీ హృదయనాథ్ కుంజ్రూ నర్వెంబర్ ఆఫ్ ఇండియన్ సొసైటీ అధ్యక్షులుగా చాలకాలంగా పనిచేస్తున్నారని, పార్లమెంటరీ వ్యవహారాలలో ఆయనకు గణనీయమైన అనుభవముందని, అందువల్ల ఆయనను రాష్ట్రపతిగా ఎన్నుకొనుటకు సమర్థనమన్నారు

ఇజ్రాయిల్ దుర్మార్గం

(1 వ పేజీ తరువాయి)

మిక సంస్థ సాంకేతిక సహకారాన్ని అందించ వని తాను కోరుతున్నానని శ్రీ థామస్ తెలియజేశారు. రాష్ట్రంలోని యువజనుల ఎదుట తన ప్రతిపాదనను తాను పునరుద్ఘాటిస్తున్నానన్నారు. మిశ్రమలోహాల కర్మాగారం ఏర్పాటుచేయడం వారి ఆదేశాలరమని, దానివలన మరికొన్ని అనుబంధ పరిశ్రమలు నెలకొల్పేందుకు అవకాశ మున్నదని పేర్కొన్నాడు.

తానిని వృష్టిలో పెట్టుకుని సోవియట్ యూనియన్ సహకారం కోరలం జరిగింది. బిలాసు, గోవారా కర్మాగారాలకు సోవియట్ యూనియన్ సహాయం చేస్తున్నందువలన మూడవ కర్మాగారానికి సహాయం చేయవలసిందని ఆ దేశం సిఫారసు చేసిందని అన్నారు. ఇతర సోదరస్థ దేశాలకోసారా ఈ విషయమై సంప్రతింపులు జరుగుతున్నాయని. తమ జాబితాలోని ఎనిమిదవదాన్ని అమలుపరుస్తున్నామని అన్నారు.

అన్నిఅవసరాలకు నిరంతరముతే ప్రత్యామ్నాయ మార్గంగా జపాన్‌తోగాక ఈ పరిశ్రమస్థాపనపై సంప్రతింపులు జరపనున్నారని అన్నారు.

కేరళ యునైటెడ్ ఫ్రంటులోని వామపక్షాలు చేయాలనే యుగోస్లావియా, రుమేనియా ప్రతిపాదనలను మార్క్సిస్టులు బలపరిచినట్లు అన్నారు. ప్రస్తుత ప్రపంచ రాజకీయాల ఎరిగి దృష్ట్యా ఈ మద్దతును యివ్వటం జరుగుతుందని తను అర్థం చేసుకోగలనని శ్రీ థామస్ అన్నారు.

పారిశ్రామిక సహకారంపై ముఖ్యమంత్రి యింతవరకు ఎటువంటి హామీలు చేయలేదని శ్రీ థామస్ తెలియజేశారు.

మంత్రివర్గం నడైనప్పటికి ముఖ్యమంత్రి వాయకత్వం యివ్వటం ముఖ్యమైనదని శ్రీ థామస్ అన్నారు. ముఖ్యమంత్రి పార్టీ నిర్ణయాలు, మంత్రివర్గ సహచరులలో సంప్రదించాలి లయిన సమస్యల దృష్ట్యా ముఖ్యమంత్రి సరైన నాయకత్వాన్ని ఇవ్వలేకపోతున్నారని థామస్ అన్నారు.

భారత్‌కు 40 కోట్ల డాలర్ల సహాయం

అమెరికా పార్లమెంటుకు నిక్సన్ ప్రతిపాదన

వాషింగ్టన్, మే 29

విదేశీ సహాయ కార్యక్రమం ప్రకారం వచ్చే సంవత్సరానికి భారతదేశానికి 339.5 మిలియన్ డాలర్లు (దాదాపు 40 కోట్ల డాలర్లు) యివ్వాలని అమెరికా అధ్యక్షుడు నిక్సన్ పార్లమెంటుకు విజ్ఞప్తి చేశారు.

విదేశీ సహాయాన్ని తీసుకుంటున 2210 మిలియన్ డాలర్లు మొత్తాన్ని అమెరికా పంపిణీకి కోరారు.

"అమెరికా విదేశీయాయం, ప్రపంచశాంతి వ్యయాలు అత్యవసరమైనవని" ఆయన అన్నారు.

గత సంవత్సరం 2400 మిలియన్ డాలర్లు విదేశీయాయం కొరకు అభ్యర్థిస్తే కాంగ్రెస్ 1880 మిలియన్ డాలర్లు మాత్రమే పార్లమెంటు ఆమోదించింది.

దక్షిణ, తూర్పు వియత్నాంలోని కీ దేశాల ఆర్థిక సహాయంకొరకు 621 మిలియన్ డాలర్లు కేటాయించవలసిందిగా నిక్సన్ పార్లమెంటును కోరాడు. ఈ ఎనిమిది దేశాలలో భారత, పాకిస్తాన్ దేశాలకు అధిక భాగం వస్తుంది.

వచ్చే సంవత్సరం 339.5 మిలియన్ డాలర్లు భారతదేశానికి యివ్వాలని నిక్సన్ ప్రతిపాదించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 205.9 మిలియన్ డాలర్లు యివ్వగా పాకిస్తాన్‌కు 148.7 మిలియన్ డాలర్లు యివ్వాలని అమెరికా అధ్యక్షుడు ప్రతిపాదించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత్ కు 40 కోట్ల డాలర్ల సహాయం

గుంటూరు జిల్లాలో 608 మంది మృతి

గుంటూరు, మే 29

ఇటీవల సంభవించిన తుఫాను, వరద బీభత్సంలో ఒక్క గుంటూరు జిల్లాలోనే 608 మంది చనిపోయినట్లు అధికారయుతంగా ప్రకటించారు.

అంతకుముందు 300 మంది చనిపోయినట్లు, మరో 300 మంది జాడ తెలియనట్లు అధికారులు ప్రకటించారు. జాడ తెలియని 300 మంది అచూకీ యింతవరకు తెలియనందువల్ల వారుకూడా మరణించి వుంటారని అధికారులు భావిస్తున్నారు. దాంతో మొత్తం మృతుల సంఖ్య 608 అని అధికారులు ప్రకటించారు.

సత్యనారాయణరెడ్డి స్మారకనిధికి రు. 1000 లు

కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమితి చే

హైదరాబాద్, మే 27

భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి తరపున, ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు, కామ్రేడ్ సత్యనారాయణరెడ్డి స్మారక నిధికి రు. 1000లు చెక్కును బహూకరించారు.

కా. శే. సత్యనారాయణరెడ్డి స్మారక సంఘం కార్యదర్శి శ్రీ కె. ఎల్. మహేంద్ర చెక్కును స్వీకరించారు.

ఉద్యోగుల మత విషయాల్లో పంజాబ్ మంత్రి జోక్యం

కమ్యూనిస్టు సమితి విమర్శ

చండీఘర్, మే 28

శిక్షణమత ఆచారాలను అనుసరిస్తున్నారో లేకో తనిఖీ చేయడమన్న పేరుతో రెవిన్యూ మంత్రి శ్రీ అల్మాసింగ్ ప్రభుత్వోద్యోగుల పైరైటు తీవ్రంగా జోక్యం చేసుకుంటున్నారని పంజాబ్ రాష్ట్ర కమ్యూనిస్టు సమితి విమర్శించింది.

ఈ విషయమై ముఖ్యమంత్రి శ్రీ గుర్నాం సింగ్ వివరణ నివ్వాలనీ నిక్కచ్చితంగా తోసివేయాలని పంజాబ్ రాష్ట్ర కమ్యూనిస్టు సమితి నిన్న తీర్మానించింది.

ప్రమోషన్లు, ఇంక్రిమెంటులు వారు నిజమైన నిక్కచ్చిలుగా వుండవున్న వారితో ముడిపడి వుంటాయని ఉద్యోగులకు చెప్పే ఉద్యోగం మంత్రికాదని తీర్మానంలో పేర్కొనబడింది. మతాన్ని, ప్రభుత్వం నుండి వేరుగా వుంచాలనే సూత్రాన్ని పూర్తిగా పాటించాలని కోరారు.

కోసిగిన్ కృషి

(1 వ పేజీ తరువాయి)

టుంది. తప్పనిసరిగా వచ్చేసంక్షోభాన్ని, ప్రజా కోర్కెలను పరిష్కరించ దటంద్వారానేసరిపుచ్చగలనని సోవియట్ పరిశీలకులు భావిస్తున్నారు.

అంతర్గత పాకిస్తాన్‌లోవున్న ప్రగతిశీల శక్తులను ఆర్థిక చేయూతనీయడం యాహ్యాఖాన్‌ను ప్రోత్సహించడంతోపాటు సోవియట్ సహాయ, సహకారంతో పొరుగు దేశంతో ముఖ్యంగా భారతదేశంతో శాంతియుత సహజీవన విధానాలను పాకిస్తాన్ అనుసరించేందుకు సోవియట్ ప్రభావం పర్యవసిస్తుంది. ఇటీవల ప్రజాపెల్లుపు నుండి పాఠాలు నేర్చుకుని, నిర్మాణయుత పద్ధతిలో యిబ్బందులను పరిష్కరించుకునేందుకు కొత్త ప్రభుత్వానికి ఒక అవకాశం యివ్వాలని సోవియట్ యూనియన్ భావిస్తున్నది.

భారత్-పాకిస్తాన్‌లమధ్య స్నేహ వంతెన నిర్మాణానికి సోవియట్ యూనియన్ భావిస్తున్నది.

వీక్షాంగ్ దశసూత్ర పథకంపై ఆందోళన

జూలై 4 నుండి 20 వరకు జరపవలసిందిగా స్టాక్ హోం మహాసభ విజ్ఞప్తి

హైదరాబాదు, మే 29

దక్షిణ వియత్నాం విముక్తి సంఘటన ప్రతిపాదించిన దశ సూత్రపథకాన్ని బలపరుస్తూ ప్రపంచం అంతటా జూలై 4 నుండి 20 వరకు ఆందోళన జరుపవలసిందిగా స్టాక్ హోంలో జరిగిన వియత్నాం మహాసభ విజ్ఞప్తి చేసింది.

మే 16 నుండి 18 వ తేదీ వరకు స్టాక్ హోంలో వియత్నాంపై జరిగిన మహాసభ విజ్ఞప్తి చేసింది.

స్టాక్‌హోంలో వియత్నాం సమస్యపై జరిగిన అత్యవసర కార్యాచరణ మహాసభకు నార్డిక్ ప్రజాస్వామ్య రిపబ్లిక్ బెర్లిన్‌లో జరిగిన వియత్నాం ప్రపంచశాంతి మహాసభ అంతర్జాతీయ సన్నాహక సంఘ సమావేశానికి హాజరై తిరిగి వచ్చిన తర్వాత, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, ఎం. ఎల్. ఎ. విశాలాంధ్ర విలేకరికి పై విషయం తెలియజేశారు.

అఖిల భారత శాంతి మండలి ప్రతినిధిగా శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య పై తెలిపిన సభలకు హాజరయ్యారు.

గోపాలకృష్ణయ్య మే 8 న బాల్‌కనుండి బయలుదేరి, మే 9న మాస్కో, రెడ్ స్క్వేర్‌లో రెడ్ ఆర్మీ విజయోత్సవాన్ని తిలకించారు. తర్వాత అదే రోజున బెర్లిన్ చేరారు.

మే 10, 11 తేదీలలో వియత్నాం ప్రపంచశాంతి మహాసభ సన్నాహక సంఘ సమావేశానికి ఆయన హాజరయ్యారు. శ్రీ కె. డి. మాలవ్య, అఖిల భారత కాంగ్రెస్ పోస్టు లిస్టు బోర్డు ప్రతినిధిగా హాజరయ్యారు.

ఈ సమావేశానికి 18 అంతర్జాతీయ సంస్థలు, 70 జాతీయ ప్రతినిధుల సంస్థలు హాజరయ్యారు.

వియత్నాం సమస్య యూరప్ భద్రత, మధ్యప్రాచ్య సమస్య, వలసవాదం, నయా వలస విధానం, జాతీయ స్వాతంత్ర్యం, జాతీయ విముక్తి సంఘటన దశ సూత్ర పథకాన్ని బలపరుస్తూ ప్రపంచం అంతటా జూలై 4 నుండి 20 వరకు ఆందోళన జరుపవలసిందిగా స్టాక్ హోంలో జరిగిన వియత్నాం మహాసభ విజ్ఞప్తి చేసింది.

మే 16 నుండి 18 వ తేదీ వరకు స్టాక్ హోంలో వియత్నాంపై జరిగిన మహాసభ సమావేశంలో కమిషన్లుగా ఏర్పడి తర్కించడం జరిగింది.

స్టాక్ హోంలో వియత్నాం సమస్యపై జరిగిన అత్యవసర కార్యాచరణ మహాసభకు 25 అంతర్జాతీయ సంస్థలు 56 దేశాల ప్రతినిధులు హాజరయ్యారు.

అమెరికానుండి వచ్చిన 40 మంది ప్రతినిధులలో సలువుకు ప్రీగోలుండడం ప్రముఖమైన అంశం.

జాతీయ విముక్తి సంఘటన దశ సూత్ర పథకాన్ని బలపరుస్తూ పార్లమెంటు సభ్యుల సంతకాలు సేకరించవలసిందిగా వివిధ సంస్థలు మహాసభ విజ్ఞప్తి చేసింది. జూలై 4 నుండి 20 వరకు ఆందోళన జరుపవలసిందిగా విజ్ఞప్తి చేసింది.

దక్షిణ వియత్నాం రేడియో నౌకల్ని నదులు రవాణాను తిరస్కరించవలసిందిగా మహాసభ నౌకా కార్మికులకు విజ్ఞప్తి చేసింది.

అమెరికాలోను, అమెరికా బయట సైనికుల రిక్రూట్‌మెంటును వ్యతిరేకిస్తూను, అమెరికా సామ్రాజ్య సైన్యాల నుండి సైనికులు గమనాలు, సైన్యాలు వ్యతిరేకంగా ప్రచారం చెయ్యడానికి సైన్యంలో లేని వారిందిగా వున్న నిర్బంధ విధానానికి వ్యతిరేకంగా క్రియాశీలమైన కార్యాచరణ కొనసాగించడానికి అమెరికన్లు ఎక్కువ సహకారం అందించాలని మహాసభ విజ్ఞప్తి చేసింది.

సంతకాల సేకరణకు మహాసభ విజ్ఞప్తి పాలాన్ని జారీచేసింది.

'తారా' నర్సింగ్‌హోమ్‌కు ప్రారంభోత్సవం

విజయవాడ, మే 29

విజయవాడ, గాంధీనగర్‌లోని రామటాకీస్‌కు ఎదురుగా ఏర్పాటు చేసిన "తారా" నర్సింగ్‌హోమ్ ను డాక్టరు పిన్నమనేని వెంకటేశ్వరరావు నేడు ప్రారంభోత్సవం చేశారు. [illegible] ఇందిరాదేవి [illegible] ఈ నర్సింగ్ హోమ్ నిర్వహిస్తున్నారు.

నగరంలో నేటి సినిమాలు

శ్రీనివాసమహాల్	పాతి
సరస్వతి	చిత్రతకుటుంబం
రాజ్యమహల్	బందిపోటు దొంగలు
మారుతి	అమ్మలు అంతస్తులు
కేవీమహల్	మర్డరింగ్
లీలా	నాకో ఆస్ ఉన్న
నవరంగ్	డాక్టర్ గో
జైహింద్	అర్ధరాత్రి
లక్ష్మి	బొమ్మలు చెప్పిన కథ
బోడా	టక్కరి దొంగ-చక్కని చుక్క
శ్రీ దుర్గాకామేశ్వరి	గండికోట బహుమతి
అలంకార్	మూగమనసు
రామా	కలవారయినారు
తిరుపతి	గజదొంగ గంగన్న
విజయా	జీతి కుమారుడు
దుర్గామహల్ (పటమట)	బొమ్మలు చెప్పిన కథ

నరసరావుపేటలో నిరాహారదీక్ష

హైదరాబాదు, మే 21

ప్రత్యేక తెలంగాణా కోసం హైదరాబాదులో నేడు మూడవరోజు నిరాహారదీక్షలు జరిగాయి.

మెదక్ జిల్లా సిద్దిపేటకు చెందిన శ్రీ ప్రభాకర్, యునివర్సల్ కార్పొరేషన్ కార్యాలయమందు నిరాహారదీక్షను ప్రారంభించారు.

శ్రీ ఎ. కృష్ణారావు, పి. కృష్ణారావు, కీసరబాలలో కిరణ్ కుమార్ విద్యార్థి విద్యావాపు నిరాహారదీక్ష ప్రారంభించారు.

వరంగల్లులో 59 మంది పికెటర్ల అరెస్టు

హైదరాబాద్, మార్చి 29

వరంగల్లులో నేడు ప్రభుత్వ కార్య

విశాలాంధ్ర

1969 మే 30 శుక్రవారం

విద్యార్థులలో నవ చైతన్యం

కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ, యూనివర్శిటీ గ్రాంట్సు కమిషన్లు, ఢిల్లీలో నిర్వహించిన విద్యాగోష్ఠి అనేక విధాల ప్రాధాన్యం కలిగి ఉన్నది.

ఈ గోష్ఠిని ఏర్పరచింది అధికారులు. హాజరైంది దేశంలోని 63 విశ్వవిద్యాలయాల విద్యార్థి సంఘాల ప్రతినిధులు. దాదాపు అన్ని విశ్వ విద్యాలయాల నుండి ప్రతినిధులు హాజరైనారు.

చర్చలలో విద్యార్థి ప్రతినిధులు తమ అభిప్రాయాలను నిర్మొహమాటంగా వివరించారు.

నిరుద్యోగ సమస్యా పరిష్కారం చర్చలలో ముఖ్యాంశం. అందు కనుగుణంగా విద్యా విధానాన్ని రూపొందించాలనేది ప్రతి ఒక్కరి ప్రసంగాలలోనూ ధ్వనించింది.

ప్రస్తుత సామాజిక వ్యవస్థ పరిధులలోనే ఈ సమస్య పరిష్కారం జరగాలని, సాధ్యమని వాదించిన విద్యార్థులు మొదలుకొని విప్లవం ద్వారా సామాజిక వ్యవస్థను మార్చనిదే ఏ ఒక్క సమస్యా పరిష్కారంకాదు - అని వివరించిన విద్యార్థుల వరకు - అందరూ ఈ చర్చలలో పాల్గొన్నారు.

సుదీర్ఘ చర్చల అనంతరం ఈ గోష్ఠి ఆమోదించిన తీర్మానాలు, విద్యార్థులలో వ్యక్తమౌతున్న నవచైతన్యానికి తార్కాణంగా ఉన్నాయి.

ఉపాధి కల్పనకు ఉపయోగపడేదిగా విద్యా విధానం ఉండాలనేది మొదటి తీర్మానం. విద్యావిధాన నిర్ణయంలో, విద్యాలయాల నిర్వహణలో విద్యార్థులకు భాగస్వామ్యం ఉండాలనేది రెండో తీర్మానం. విద్యార్థులలో క్రమశిక్షణను నెలకొల్పే బాధ్యత ఇప్పటివలె ఉపాధ్యాయులకు కాక, విద్యార్థి ప్రతినిధుల సంఘాలకు దఖలు పరచాలనేది అతి ముఖ్యమైన మరో తీర్మానం

గురువు చెప్పేవాడు, శిష్యుడు మారు ప్రశ్న వేయకుండా వినేవాడు అనేది ప్రాచీన విద్యా విధానానికి ప్రాతిపదిక. శతాబ్దాలు, శత శతాబ్దాలు, స్థాణు రూపంలో కొనసాగిన సామాజిక వ్యవస్థకు, ఆ విధానం ప్రతిబింబం. పెట్టుబడిదారీ నాగరికత ప్రపంచ వ్యాపితంగా రూపొందిన మీదట, పైఅవగాహన కొంతమారింది. కొంత మాత్రమే, మౌలికంగా కాదు. పెట్టుబడిదారీ వ్యవస్థ ప్రపంచ వ్యాపితంగా జీర్ణావశిష్టమై, కుళ్ళి కంపుకొడుతున్న ఈనాడు, మరో విచిత్రమైన వాదన బయలుదేరింది.

సమాజంలో కల్లోలాలు, అసంతృప్తి, ఆందోళనలు ఎలాగూ తప్పటంలేదు. కనీసం విద్యాలయాలనైనా వానికి దూరంగా ఉంచాలనే పేరుతో, పూర్తి అభివృద్ధి నిరోధకమైన పద్ధతిలో విద్యా విధానం కొనసాగించాలనే దోరణి తల ఎత్తుతూంది.

ఇందుకు నిరసనగా, నేడు ప్రపంచ వ్యాపితంగా విద్యార్థుల అందోళన బయలుదేరింది.

ఫ్రాన్సులో గత సంవత్సరం మే నెలలో, స్ట్రాస్బర్గ్ విశ్వవిద్యాలయవిద్యార్థులపోరాటం, కాలంతీరి, బూజుపట్టిన పాత విద్యా విధానానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటమే పెట్టుపడిదారీ ప్రపంచమంతటా విద్యార్థిలోకంలో వ్యక్తమౌతున్న అసంతృప్తిలో భాగమే భారతదేశంలోని విద్యార్థి ఆందోళన.

ఈ అసంతృప్తి వక్రమార్గాలు చేపట్టకుండా, సక్రమమైన అభ్యుదయకర మార్గాన వికసించే జాగ్రత్త వహించాలి. లక్ష్య శుద్ధిలేని అసంతృప్తి అరాచకానికి, నిశృంఖలత్వంలోకి మళ్ళి పూర్తి అభివృద్ధి నిరోధక వర్గాల కుపకరించిన ఉదంతాలు గతంలో చూశాము. ఇప్పుడూ ప్రత్యక్షంగా మనదేశంలోనూ, ఇతర దేశాలలోనూ చూస్తున్నాము.

ఇట్టి పరిస్థితులలో ఢిల్లీలో జరిగిన గోష్ఠి ఆమోదించిన ఒక తీర్మానానికి మేము ప్రత్యేక ప్రాధాన్యమిస్తున్నాము.

అదేమంటే—

భయంకర రూపం ధరిస్తున్న నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలంటే, ఆర్థిక వ్యవస్థలో సమూలమైన మార్పులు రావాలని, రాజభరణాల రద్దు, భూకమతాల సీలింగ్, ధనిక వర్గాలపై అదుపు, ప్రభుత్వ రంగ విస్తరణ—వంటి చర్యలు తీసుకోవాలనేదే ఆ తీర్మానం

ఈ తీర్మానం ఆమోదించడంద్వారా ఢిల్లీగోష్ఠి విద్యార్థులకు సక్రమమైన మార్గాల నిర్దేశించింది. విద్యార్థులలో వెల్లివిరుస్తున్న నవ చైతన్యాన్ని వ్యక్తీకరించింది.

ఈ గోష్ఠిలో మరొక విశిష్టతకూడా ఉంది.

గోష్ఠి ఆమోదించిన వివిధ తీర్మానాలను, ముఖ్యంగా, విద్యా విధాన సంస్కరణలకు సంబంధించిన వాటిని సకాలంలో అమలు జరపకపోతే, ప్రత్యక్ష కార్యాచరణకు దిగుతామనే హెచ్చరికను కూడా చేసింది.

పీటన్నిటి దృష్ట్యా, ప్రభుత్వం సకాలంలో, విద్యావిధాన సంస్కరణలను పైన సూచించిన రీతిగా చేపట్టటం అవసరం.

విశాఖ జిల్లాలో విద్యుత్ ఉద్యోగుల పోస్టల్ సర్వే ఉద్యమం

విశాఖపట్నం, మే 28

విశాఖజిల్లా లో ఈనెల 10 11 తేదీలలో ఆంధ్రప్రదేశ్ ఎస్. జి. వో. వర్కర్స్ యూనియన్ ఉద్యోగుల పోరాట నిర్ణయాలపట్ల విశాఖజిల్లాలో విద్యుత్ ఉద్యోగులంతా "పోస్టల్ సర్వే" ఉద్యమాన్ని ప్రారంభించారు.

తమ డిమాండ్లను అంగీకరించాల్సిందిగా ఆంధ్ర రాష్ట్ర విద్యుచ్ఛక్తి వర్కర్స్ యూనియన్ వారి కోరుతూ ఉద్యోగులంతా రాష్ట్రపతికి పంపాలని వారు కోరుతున్నారు.

శ్రీ సత్యనారాయణ రెడ్డి స్మారకనిధి

జగ్గయ్యపేట మోటారు వర్కర్స్ యూనియన్ విరాళం

జగ్గయ్యపేట, మే 28

జగ్గయ్యపేట మోటారు వర్కర్స్ యూనియన్ ఈనెల 12 వ తేదీన శ్రీ కంకటావెట్టి అధ్యక్షతన సమావేశమై ప్రముఖ ట్రేడ్ యూనియన్ నాయకుడు శ్రీ ఎస్. సత్యనారాయణరెడ్డి. గారి జ్ఞాపకార్థం వారి పేరున స్మారక నిధికి రు. 25 లు విరాళం పంపారు.

భారత్-సోవియట్ సహకారం

—సాంకేతిక విద్యలో

న్యూఢిల్లీ మే 28

అప్లైడు సైన్సు సాంకేతిక విద్యలలో భారత్, సోవియట్ దేశాల శాస్త్రవేత్తలు కలసి పని చేయటానికి గల అవకాశాలను గురించి యిరు దేశాలు పరిశీలిస్తున్నవి.

ఈ విషయంపై శాస్త్రీయ, పారిశ్రామిక పరిశోధనా సంస్థతో చర్చలు జరిపే నిమిత్తం ఏ గురు సభ్యులుగల సోవియట్ శాస్త్రజ్ఞుల బృందం ఈ రోజు ఢిల్లీ చేరుకుంటుంది

ఇంతవరకు ఫ్యూర్ సైన్సులకు చెందిన శాస్త్రీయ పరిజ్ఞానాన్ని మాత్రమే యిరుదేశాలు పరస్పరం మార్పు చేసుకుంటున్నాయి.

పై ప్రతిపాదనను భారత పారిశ్రామిక వేత్తలు ఆహ్వానించారు. ఈ సంవత్సరం సోవియట్ యూనియన్‌లో పర్యటించవలసిందిగా భారతీయ శాస్త్రజ్ఞుల బృందాన్ని సోవియట్ యూనియన్ ఆహ్వానించింది. ఈ బృందానికి డాక్టర్ ఆత్మారాం నాయకత్వం వహిస్తారు.

నేడు భారతదేశానికి రానున్న సోవియట్ శాస్త్రజ్ఞుల బృందానికి సోవియట్ శాస్త్రీయ, సాంకేతికసంఘం సభ్యుడు క్రిస్టియానోవిచ్ నాయకత్వం వహిస్తున్నారు.

శ్రీ కర్పూరీ ఠాకూర్ రాజీనామా

శాసనసభ పార్టీ నాయకత్వానికి

పాట్నా, మే 29

బీహార్ యస్. యస్. పి. శాసనసభపార్టీ నాయకత్వానికి సంయుక్త సోషలిస్టుపార్టీ చైర్మన్ శ్రీ కర్పూరీ ఠాకూర్ రాజీనామా యిచ్చారు.

శాసనసభలో సభ్యత్వానికికూడ శ్రీఠాకూర్ రాజీనామా యివ్వాలని పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ జార్జి ఫెర్నాండెజ్ కోరినట్లు వచ్చిన వార్తను శ్రీ ఠాకూర్ త్రోసిపుచ్చారు. శ్రీజార్జి ఫెర్నాండెజ్ ఎప్పుడు అవిధంగా పేర్కొన్న లేదని రాజీనామా చేయాలని వచ్చిన వార్త ఆధార రహితమైందని అన్నారు.

భారత్-ఇరాన్‌ల మధ్య పారిశ్రామిక సహకారం

ఒప్పందం ముసాయిదా

కేంద్రమంత్రివర్గంచేపరిశీలన

న్యూఢిల్లీ, మే 29

భారత విదేశాంగమంత్రి శ్రీ దినేష్‌సింగ్ జూన్ మూడవ వారంలో ఇరాన్ పర్యటన జరుపుతారు. ఆసందర్భంగాఉభయ దేశాలమధ్య ఆర్థిక, పారిశ్రామికసహకార ఒప్పందంపై సంతకాలు చెయ్యడానికి వీలుగా, మంత్రివర్గం ఆ ఒప్పందం ముసాయిదాపై పరిశీలన జరిపినట్లు తెలియవచ్చింది.

ఆ ముసాయిదాకు విస్తృత అంగీకారం లభించినట్లు తెలుస్తోంది.

రెండు వారాల క్రితం విదేశీ వాణిజ్య కార్యదర్శి శ్రీ కె. బి. లాల్ నాయకత్వాన ఇరాన్ పర్యటన జరిపినప్పుడు, ఇరాన్ అధికారులతో చర్చలు జరిపి, ఉభయ దేశాల సహకారంపై వివరాలు రూపొందించారు.

ఎరువుల ఉత్పత్తికి ఇరాన్ నుండి లిక్విడ్ అమోనియాను భారత్‌కు దిగుమతి చేసుకోవడం, భారత్‌లోని ఇంజనీరింగ్ సంస్థలను ఇరాన్ కిరీదు చేయడం ఉభయ దేశాల సహకారంలోని ప్రధానాంశం.

ఉత్తర ప్రదేశ్‌లో ఆకలిచావులు

అల్లాహాబాద్, మే 29

ఉత్తరప్రదేశ్‌లోనికొండ ప్రాంతాలలోని ఆపర్‌హోర్ గ్రామంలో ఆకలితోనలుగురు మరణించారని నేడు యిక్కడ సోషలిస్టు నాయకులు శ్రీ హృదయ నారాయణశుక్లా తెలియజేశారు.

వీరు మీర్జాపూర్‌లో జరుగుతున్న పనిచేయకర్యక్రమాలలో పని దొరుకుతుందనే ఉద్దేశంతో వెళ్ళారని అక్కడ పని దొరకలేదని అందువల్ల చాలారోజుల ఉపవాసం అనంతరం మరణించారని ఆయన అన్నారు.

పేరెంట్సు సంఘం ఆందోళన

ప్రత్యేక తెలంగాణా నాయకుల ప్రకటనపై

హైదరాబాదు, మే 29

ఈనెల 28 నయిక్కడజరిగిన స్టూడెంట్సు పేరెంట్సు అసోసియేషన్ సమావేశం తెలంగాణా ఆందోళన సందర్భంగా ఏర్పడిన పరిస్థితులను సమీక్షించింది.

తమ పిల్లలు పరీక్షలను బహిష్కరించి, తెలంగాణా ఆందోళనలో సహకరించేలా తల్లిదండ్రులు సహకరించవలసిందిగా కోరుతూ విద్యార్థి నాయకులు సర్క్యులర్లు తదితరులు చేసిన ప్రకటనలపట్ల పేరెంట్సు అసోసియేషన్ ఆందోళన వ్యక్తం చేసినట్లు పై అసోసియేషన్ కన్వీనరు శ్రీ రాధాకృష్ణ తెలియజేశారు.

తరిగ్యుద్యోగుల పరిస్థితులను అవగాహన చేసుకుని, తమ పిల్లల నాయకుల వలలో పడకుండా వారి భవిష్యత్తు కాపాడాలని రాధాకృష్ణ విజ్ఞప్తి చేశారు.

యస్. యస్. పిచే స్థాయీ సంఘం ఏర్పాటు

జాతీయ సమస్యలపై పార్టీ వైఖరిని తేల్చేందుకు

పాట్నా, మే 28

ముఖ్యమైన జాతీయ సమస్యలపై పార్టీ వైఖరిని స్పష్టం చేసే నిమిత్తం 8 మంది సభ్యులుగల స్థాయీ సంఘాన్ని సంయుక్త సోషలిస్టుపార్టీ కార్యవర్గం నియమించింది స్థాయీ సంఘం కన్వీనర్‌గా శ్రీ మధులిమాయేను నియమించారు. ఈ సంఘం జాతీయకమిటీ సూచనల మేరకు పనిచేస్తుంది.

పార్టీ ముఖ్యమైన సమావేశాలన్నింటికీ మాజీ చైర్మన్ శ్రీ యస్. యమ్. ఘోష్ శాశ్వత ఆహ్వానితునిగా హాజరవగలరని యస్. యస్. పి. ప్రధానకార్యదర్శి శ్రీ జార్జి ఫెర్నాండెజ్ ఈనెల 26 న పుదయం వ్రతికా విలేకరులకు తెలియ జేశారు.

చిక్కుల్లోవున్న పార్టీ సమస్యలను పరిష్కరించే నిమిత్తం కలకత్తా వెళ్ళటకు తనకు హైకమాండ్ శ్రీ కర్పూరీఠాకూర్‌కు పార్టీ అనుమతినిచ్చిందని ఆయన అన్నారు.

పశ్చిమ బెంగాల్ యస్. యస్. పి. పార్టీలో సిద్ధాంత పరమైన వివాదాలు లేవని, తాత్కాలికంగా కొన్ని అభిప్రాయ భేదాలు మాత్రమే వున్నవని ఆయన తెలియజేశారు.

తమ పార్టీ పథకాన్ని వివరిస్తూ బెంగాల్ ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను జనాబు పశ్చింతపరకు యస్. యస్. పి. బెంగాల్ ఐక్యసంఘటన ప్రభుత్వంలో చేరే ప్రశ్న వుదయించదన్నారు.

యస్. యస్. పి. పట మార్క్సిస్టు పార్టీ ప్రవర్తనను తీవ్రంగా ఖండించారు. యస్. యస్. పి కార్యకర్తలను మార్క్సిస్టులు అవమానిస్తున్నారని, పరిస్థితి యిలాగే కొనసాగితే బట్టబయలే పశ్చిమ బెంగాల్ ఐక్యసంఘటనలో చీలికలు రావటం తథ్యమన్నారు. వారి ప్రవర్తనను మార్చుకోనట్లయితే ప్రతీకారచర్యలు తప్పవన్నారు.

పరాశు వార్తలు

మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో గందరగోళం

విశాఖపట్నం, మే 28

ఇటీవల ఇక్కడ జరిగిన విశాఖమున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశంలో తీవ్ర వాగ్వివాదాల వాకౌట్‌ల అనంతరం టౌన్ ప్లానింగ్ ట్రస్టుసభ్యులుగా శ్రీ సూర్యారావు శ్రీ బి. సన్యాసిరాజు ఎన్నికయ్యారు.

మాజీ చైర్మన్ శ్రీ టి. ఎస్. ఎన్. రాజు రాసిన లేఖను పురస్కరించుకొని, సమావేశం చెల్లనేరదని కౌంటర్ శ్రీ పైడితల్లి నాయుడు అత్యంతరం చెబుతూ ఒక తీర్మానాన్ని ప్రతిపాదించారు. ఆ తీర్మానాన్ని చైర్మన్ శ్రీ జి. వి. రమణ ఓటింగుకు పెట్టగా అనుకూలంగా 7 ఓట్లు, వ్యతిరేకంగా 27 ఓట్లు వచ్చాయి. 10 మంది సభ్యులు తటస్థంగా ఉన్నారు.

అనంతరం టౌన్ ప్లానింగ్ ట్రస్టుసభ్యుల ఎన్నిక రహస్య ఓటింగు ద్వారా జరగాలని శ్రీ పైడితల్లి నాయుడు ప్రభృతులు వాదించారు. వైస్ చైర్మన్ అల్వార్‌దాస్, శ్రీ సూర్యారావు ప్రభృతులు బహిరంగంగా ఓటింగ్ జరగాలని వాదించారు. దానిపై శ్రీ చైర్మన్ ఓటింగ్ తీసుకున్నారు.

రహస్య ఓటింగ్ జరపాలనే ప్రతిపాదనకు అనుకూలంగా 16 మంది ఓటు చేశారు. బహిరంగ ఓటింగ్ ప్రతిపాదనకు అనుకూలంగా 28 మంది ఓటు చేశారు. బహిరంగ ఓటింగ్ జరపాలనే విజ్ఞప్తానికి నిరసనగా శాసన సభ్యులు శ్రీ సన్యాసిరావు. శాసనమండలి సభ్యులు శ్రీ అచ్యుత రామరాజు ప్రభృతులు 14 మంది వాకౌట్ చేశారు.

అధికారపక్ష నాయకులు డాక్టర్ డీన్ కూడా సమావేశం నుండి బయటకు పోయారు. కుమారి అప్పలనరసమ్మ సమావేశంనుండి వాకౌట్ చేసి తిరిగి సమావేశానికి హాజరయ్యారు. ఒక్క కుమారి అప్పల నరసమ్మ మినహా మిగతా వాకౌట్ చేసిన సభ్యులు సమావేశంనుండి బయటకువెళ్ళిన వారు ఎవ్వరూ ఓటింగులో పాల్గొనలేదు.

అనంతరం టౌన్ ప్లానింగ్ ట్రస్టుసభ్యత్వానికి శ్రీ సూర్యారావు. శ్రీ బి. సన్యాసిరాజు గార్లపేరు ప్రతిపాదించబడ్డాయి. ప్రత్యామ్నాయ ప్రతిపాదన ఏదీ లేనందున వారు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు చైర్మన్ ప్రకటించారు.

వాకౌట్‌కు ముందు శాసనసభ్యులు శ్రీ సన్యాసిరావు. కాంగ్రెస్ శాసనమండలి సభ్యులు శ్రీ జి. అప్పలస్వామి మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగింది. అధికార పక్ష సభ్యులు శ్రీ సత్యారావుకు ప్రతిపక్షానికి చెందిన శ్రీ ఆదుర్తి సన్యాసిరావుల మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగి, ఒకరి నొకరు తిట్టుకుంటూ, చేయులు కలిసే పరిస్థితి ఏర్పరుచుకుని, మీరాలు సభ్యులు తోక్యం కల్పించుకొని వారించారు. మొత్తం మీద రసమయ సమావేశం చాలా అసహ్యకర వాతావరణంలో జరిగింది.

రిక్షా కార్మికుల ఊరేగింపు

ఈనెల 20 వ తేదీ ఉదయం పట్టణంలోని రిక్షాలన్నీ తిరగటం మానివేశాయి. కార్మికులు మూకుమ్మడిగా పైన ఎ. పి. టి. యు. సి. నాయకులు శ్రీ కె. గురుమూర్తి నాయకత్వాన ఊరేగింపుగా కలెక్టర్ కార్యాలయానికి వెళ్ళారు. ఊరేగింపునకు శ్రీ కె. గురుమూర్తితోపాటు రిక్షా కార్మిక సంఘ ఉపాధ్యక్షులు శ్రీ సి. హెచ్. పెంటయ్య, సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. సన్యాసి నాయకత్వం వహించారు. యూనియన్ నాయకులు కలెక్టర్ పి. ఎ. శ్రీ థామోదరరెడ్డిని కల్సుకొని విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించారు.

అక్కడ జరిగిన బహిరంగ సభకు శ్రీ సి. హెచ్. పెంటయ్య అధ్యక్షత వహించారు. సభలో శ్రీ కె. గురుమూర్తి ప్రసంగించారు.

పట్టణంలో కొత్తగా ప్రవేశపెట్టబడుతున్న ఆటో రిక్షాలను ఇర్మా కాండీకోలకుమాత్రమే పరిమితం చేయాలనీ, గతంలో సిటీ బస్సుల యజమానులకు, రిక్షా కార్మిక సంఘ నాయకులకు సుదీర్ఘ కుదిరిన ఒప్పందాన్ని తు. చ. తప్పకుండా అమలు జరపాలని రిక్షా కార్మిక నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

కె. జి. హెచ్. బ్రాంచి నూతన కార్యవర్గం

ఈ నెల 21 వ తేదీన ఇక్కడ ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ కె. జి. ఆసుపత్రి బ్రాంచి సర్వసభ్య సమావేశం జరిగింది.

సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సభకు అధ్యక్షత వహించిన ప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. గురుమూర్తి దేశ రాజకీయ పరిస్థితులపైన, కార్మిక వర్గం, ముఖ్యంగా ఆస్పత్రి సిబ్బంది ఎదుర్కొంటున్న పరిస్థితులపైన రిపోర్టు ఇచ్చిన అనంతరం కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

అధ్యక్షులుగా పార్లమెంటు సభ్యులు, ప్రముఖ కార్మిక నాయకులు శ్రీ ఎం. వి. భద్రం, ఉపాధ్యక్షులుగా శ్రీమతి బి. యశోద, డబ్ల్యు. అప్పారావు. కార్యదర్శిగా శ్రీ యం. సత్యనారాయణమూర్తి, సహాయ కార్యదర్శులుగా శ్రీ యు. లు కె. మహేశ్వరరావు, ఎన్. నరసింహం, కోశాధికారిగా శ్రీ వై. అప్పలనాయుడు, ఎన్నికయ్యారు. మరో 12 మంది కార్యవర్గ సభ్యులను సమావేశంలో ఎన్నుకున్నారు.

జూన్ 20న నిరసన సమ్మె

హైద్రాబాద్ ఇంజనీరింగ్ కార్మికుల సదస్సు నిర్ణయం

హైదరాబాద్, మే 29

స్థానిక ఎ. పి. టి. యు. సి. ఆఫీసులో సనత్‌నగర్ ఇంజనీరింగ్ వర్కర్సు యూనియన్ అధ్యక్షులు శ్రీ కె. యస్. మహేంద్ర అధ్యక్షతన ఈ నెల 27న ఇంజనీరింగ్ వర్కర్ల సదస్సు జరిగింది. ఎ ఐ టి. యు సి కి, అనుబంధించబడిన హైదరాబాదు పట్టణంలోని 15సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు.

1969 జూన్ 20 న ఒకరోజు నిరసన సమ్మె జరపాలని సదస్సు నిర్ణయించింది.

ఇంజనీరింగ్ రంగాన సంఘ సిఫార్సులకు తుదిరూపం యివ్వడంలో కేంద్ర ప్రభుత్వం ఆలస్యం చేస్తున్నందుకు ఈ సదస్సు ఖండించింది. త్వరలో తుదిరూపం యివ్వకపోయినట్లయితే ఇంజనీరింగు కార్మికులు ప్రత్యక్ష కార్యాచరణకు పూనుకోక తప్పదని తెలియజేశారు.

శ్రీయుతులు అంగోకరాం, మిరాజ్ సూఫీ (పట్టణ ట్రేడ్‌యూనియన్ కౌన్సిల్ అధ్యక్ష కార్యదర్శులు). ఎం. ఎ. రజాక్ (ప్రాగాటూల్స్), సదస్సులో ప్రసంగించారు.

సిటీ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ కార్యదర్శి శ్రీ పి. నాగేశ్వరరావు ప్రతిపాదించిన భవిష్యత్ కార్యక్రమాన్ని సదస్సు ఆమోదించింది.

ఈ కార్యక్రమం మేరకు ఇంజనీరింగ్ పారిశ్రామిక కార్మికులు తమ తమ ఫ్యాక్టరీల ఎదుట జూన్ 9,10,11 తేదీలలో ధ్యాన్లీలు జరించి ప్రదర్శనలు జరుపుతారు. జూన్ 20 న నిరసన సమ్మె జరుపుతారు.

అన్ని ట్రేడ్ యూనియన్‌లు యీ ఉద్యమంలో చేరవలసిందిగా సదస్సు విజ్ఞప్తి చేసింది.

యూనియన్ గుర్తింపు రద్దుకు నిరసన

హైద్రాబాద్, మే 29

ప్రైవేట్ టీచర్సు యూనియన్, తెలంగాణా ఎన్. జి. వో.ల సంఘాల గుర్తింపును రద్దు చేస్తూ ప్రభుత్వం జారీచేసిన ఉత్తరువును శ్రీ వి. పి. రామచారి, ఎం.ఎల్.సి. తీవ్రంగా ఖండించారు.

పై రెండు సంఘాల గుర్తింపును రద్దు చెయ్యడం పూర్తిగా ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యఅనితెలియజేశారు. ఆమోదనుఉద్యోగం నుండి బర్తరఫ్ చేసినందుకు నిరసన వ్యక్తం చేశారు.

రాజమండ్రి వార్తలు

వికలాంగులకు వృద్ధులకు సహాయ కార్యక్రమాలు

రాజమండ్రి, మే 28

"వికలాంగులు, వృద్ధులు అయిన యాచకులకు తగిన పోషణ ఏర్పాటు చేయుట, నిరాశ్రయులకు రక్షణ గృహములు, సోమరయాచకులకు వృత్తికల్పనాలు కలిగించాలనే ధ్యేయంతో ఇటీవల మున్సిపల్ హాలులో పార్లమెంటు సభ్యులు డాక్టర్ కల్లూరి డి.ఎస్.రాజు అధ్యక్షతన ఒకసభ జరిగింది.

ఈ మహాసభకు హాజరు కావలసిందిగా పట్టణంలోని శాసన సభ్యులు, మునిసిపల్ చైర్మన్, పార్లమెంటు సభ్యులు, డాక్టర్లు, అడ్వొకేటులు, వివిధ రంగాల వర్గాలకు 52 మందితో ఒక కరపత్రాన్ని విడుదల చేశారు.

పట్టణంలో యాచక వృత్తిని నిర్మూలించి, సోమరులైన యాచకులకు పని కల్పించి, వికలాంగులు, వృద్ధులకు రక్షణ కల్పించడానికి గాను పట్టణంలో వివిధ రకాల వర్గాలలోని స్థిర దరాస్తుల రూపంలో వాటి ఆస్తుల విలువను యాభై లక్షల దాకా పున్నవి.

ఇవికాక జీవకారుణ్య సంఘం, గో రక్షణ సంఘంతదితరమత, విద్యాసంబంధమైనసంస్థలలో చాలాభాగం డబ్బు ఖర్చు లేకుండానూ, కొన్నిట్రస్టులలో ఆదాయం పూర్తిగానూనిల్వ వుండిపోతున్నాయని, కొన్ని సంస్థల ధనం దుర్వినియోగం అవుతోందని. కాబట్టి పై ట్రస్టులు, సంస్థల ఆదాయాన్ని పై కార్యక్రమాలకు వినియోగపరిచి కృషిచేయాలని కోరారు.

ఈ సభకు అడ్వొకేటు శ్రీ జి. ఎస్. కృష్ణ స్వాగతం చెప్పి ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను వివరించారు.

శ్రీయుతులు డా. ఎ. వి. నాగేశ్వరరావు ఎట్టూరు ప్రభాకరరావు, మండపల్లి అప్పలరాజు, కొప్పిడి లింగరాజు, మద్దూరి శివరామకృష్ణయ్య. శ్రీకాకాపు సత్యానందం, ప్రసంగించారు.

డా. కల్లూరి డి. ఎస్. రాజు అధ్యక్షులుగా శ్రీ రవణం శ్రీరాములు కన్వీనరుగా, ఎనుమిమంది ప్రముఖులు శ్రీయుతులు జి. యస్. కృష్ణ, పోతుల వీరభద్రరావు, చాలరాజు మహర్షి, కొప్పాల నాగిరెడ్డి, ఎనాల తదితర ప్రభృతులతో ఒక కమిటీని ఎన్నుకున్నారు.

ఆంధ్రప్రదేశ్ సమైక్యతపై బహిరంగ సభ

విక్రమపురంలో ఆంధ్ర మహాజనసభ ఆధ్వర్యాన ఆంధ్రప్రదేశ్ స్థితిగతులపై ఇటీవల బహిరంగసభ జరిగింది.

మహాజనసభ అధ్యక్షులు శ్రీ గుమ్మిడిపల వెంకటసుబ్బారావు అధ్యక్షత వహిస్తూ అరవిందఘోష్, తిలక్, చిత్తరంజన్ దాస్, మహాత్మాగాంధీ మొదలైన గొప్పజాతీయ నాయకులందరి ఆలోచనకను గుణ్యంగానే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందనీ, ఇప్పుడు తెలంగాణాను ప్రత్యేకించవలసిన అవసరం ఏ విధంగానూ కనబడదనీ, ముఖ్యమంత్రి కాని, హైద్రాబాద్ మేయరు గాని సాధ్యమైనంత త్వరలో అఖిలాంధ్ర మహాసభ జరించి, ఆంధ్ర ప్రదేశ్ ప్రజలకు భవిష్యత్తుపై విశ్వాసం కలిగేలా చెయ్యాలని అన్నారు.

శ్రీయుతులు కుంటుముక్కల జుట్టూరి యుసు,చిట్టూరివ్రభాకరబాబారి, (ఎం ఎల్ ఎ) కొప్పిడి లింగరాజు, మద్దూరి శివరామకృష్ణయ్య, ఎం. ఎస్. దారి, యర్రచిల్లి జయసూర్యరావు ప్రసంగిస్తూ ప్రత్యేక తెలంగాణ ఎట్టి పరిస్థితిలోనూ ఏర్పడకూడదని అన్నారు.

సీతారామస్వామి మృతికి సంతాపం

శ్రీ కొత్త సీతారామస్వామి (రాందాసు) మరణానికి సంతాప సూచకంగా మే 22 వ తేదీ రాత్రి సినిమా హాళ్ళు మ్యాట్నీలు ఆపు చేశారు.

శ్రీ సీతారామస్వామి వయస్సు 54 సంవత్సరాలు. భార్య. పదహారు, కుమార్తె పూనాలు. శ్రీ సీతారామస్వామి స్వగ్రామం ఇక్కడికి 18 మైళ్ళలోగల సీతానగరం. సీతానగరం సత్యాగ్రహ పోరాటంలో ప్రముఖ పాత్ర వహించారు.

స్థానీయ బ్రహ్మత్యోస్యుల సుబ్రహ్మణ్యం సీతానగరాశ్రమ స్థాపకుల నాయకత్వాన జరిగిన సత్యాగ్రహ పోరాటంలో అరెస్టయి జైలుకి వెళ్ళారు.

ఆస్పత్రిలోనుండి మరణించేవరకు తాతీదు బాధలతో కటాక్షపడుచూ, దయాళిగా అందరిచేత పొగడబడుచున్నారు వారు వాణిజ్య మండలికి అధ్యక్షులుగా వరసగా రెండు సార్లు ఎన్నికైనారు. వీరి హయాంలో వీరి కృషి పలితంగా లాంబరు కార్మాలయాన్ని కొనడం జరిగింది.

సంతాప ప్రకటనలు

శ్రీ కొత్త సీతారామస్వామి మృతికి శాసన సభ్యులు,శ్రీ చిట్టూరి ప్రభాకరరావు, జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ముళ్ళపూడి సూర్యనారాయణ, నన్నపుడు మున లయ్య మాట్లాడారు.

అనంతరం విశ్వశాంతిమండలి వారి చే 'పట్టాభిషిక్త బండి' ప్రదర్శింపబడింది.

శ్రీ బి. నరసింహారెడ్డి ఖండన

చెన్నారెడ్డి ఎన్నికపై

హైదరాబాద్, మే 27

"తెలంగాణా ప్రజాసమితి" అధ్యక్షులుగా మళ్ళీ చెన్నారెడ్డి నియామకంపై శాసన సభలో మార్క్సిస్టు నాయకులు శ్రీ బీమిరెడ్డి నర్సింహారెడ్డి యిలా ప్రకటించారు:

"తెలంగాణా ప్రజాసమితికి కాంగ్రెసు నాయకులైన చెన్నారెడ్డి, రంగారెడ్డి, లక్ష్మిట్ గార్లతో నేడుగా సంబంధం లేదని తెలంగాణా ఆందోళనకారులు తమ ప్రచార సందర్భంలోకరబుద్లు చెబుతూ, ప్రజల్ని పంచిస్తూ వచ్చారు. కాని ఈరోజు దీని పారదర్శకత్తో చెన్నారెడ్డియేనని, నిర్మాణకర్త్యా, అధికారకర్త్యా కూడా స్వయంగా వారి నోటినుంచే వెల్లడి కావడంతో ప్రజాసమితి అసలు రహస్యం బయటపడింది. అపఖ్యాతి పాలై, ప్రజలతో రోసివేయబడిన కాంగ్రెసు పాలకులుగా ఉంటూ, తెలంగాణా ప్రజల అష్టదిగ్బంధాలను కారకులుగా బ్రహ్మానందరెడ్డికి చేర్చుగానని చేసిన చెన్నారెడ్డి కొండా లక్ష్మిట్ మొదలగువారు ఇరుకుళ్ళిపోతున్న కుర్చీలోగికి (కాంగ్రెసు)తెలంగాణాకాంగ్రెసు అనే కొత్త పలువలువతొడిగి తెలుగు ప్రజలను వంచింద జూస్తున్నారు.

కాని ఇలాటి పగటి వేషగాళ్ళ నెందరినో వసిగట్టి, పట్టికొట్టిందని "విప్లవ తెలంగాణా" ప్రకటనీకం వీరి అటలు సాగనివ్వబోరనుట నిస్సందేహం" విశాలాంధ్రలో ప్రజారాజ్యానికై ముందుకు సాగుట ముమ్మాటికీ నిజం.

నడి వయస్సులోనే కన్నుమూశారనే వార్త వినుటకు చాలా విచారిస్తున్నాం. జాతీయోద్యమంలో పాల్గొన్నారు. రాజమండ్రి చాంబర్ ఆఫ్‌కామర్సు అధ్యక్షులవని రెండుసార్లు నిర్వహించారు. అందరితోను స్నేహంగా వుండటమే గాక, అన్ని సంస్థలకు శక్త్యానుసారం సహాయం చేసే వారు.

ఈయన మృతికి మా గాఢ సంతాపాన్ని వ్యక్త పరుస్తూ, ఆయన భార్యా బిడ్డలకు బంధుమిత్రులకు, మా హృదయపూర్వక సానుభూతిని అందచేస్తున్నాము.

యువజన సంఘం 8 వ వార్షిక

గుంటూరుజిల్లా తుపాను బీభత్సంలో వందలాది ప్రాణాలను బలిగొన్న మృత్యు రక్కసి నిలయతాండవం



బాపట్ల తాలూకా సంగం గ్రామంలో వరదకు కొట్టుకుపోగా మిగిలిన గృహ శిథిలాలమధ్య మానవ మృతకళేబరాలు

[illegible] ప్రభుత్వానికి [illegible] ప్రాంతం వెళ్ళలేదట. వందలాది శవాలతోనిండిన ఈ ప్రాంతంలో స్థానిక ప్రజలే చొరవతీసుకొని శవాలను ఖననం చేశారు. బాపట్ల తాలూకా నీలాయపాలెంలో ఒక స్త్రీ శవాన్ని పూడ్చుతున్న దృశ్యం.



ఉప్పుగుండూరు — చినగంజాం మధ్య వరదకు కూలిపోయిన ఒక రైల్వే వంతెన

గుంటూరుజిల్లా నుమరుభూమిగామార్చినతుపానుబీభత్సం

తెనాలి, రేపల్లె, బాపట్ల, ఒంగోలు తాలూకాల్లోని విధ్వంసకాండ వివరాలు

విజయవాడ, మే 20

గుంటూరు జిల్లాలో తెనాలి, రేపల్లె, బాపట్ల, ఒంగోలు తాలూకాలను, మరికొన్ని ప్రాంతాలను విధ్వంసకాండలో నింపివేసిన తుపాను బీభత్సం కల్గించిన దుష్ఫలితాలను గురించి ఇప్పుడిప్పుడే సవివరమైన వార్తలు అందుతున్నాయి. మారుమూల గ్రామాల్లో సంభవించిన విధ్వంసకాండ శిలలను సైతం కరిగించి వేసేంత దారుణంగా వున్నది.

తెనాలి, రేపల్లె తాలూకాల్లో శ్రీ బొడ్డు కృపానందం నాయకత్వాన పర్యటించిన బృందం ప్రభుత్వంయొక్క సహాయ చర్యలు ఏమీ సరిపోవడంలేదని - ఇంకా విస్తృత పర్చాలని కోరారు.

పౌర అధికారుల కార్యక్రమాలతో సరిపుచ్చక-ఇరిగేషన్ సౌకర్యాల పునరుద్ధరణకు సైతం సైన్యాన్ని ఉపయోగించాలని శ్రీ ప్రగడ కోటయ్య కోరుతున్నారు.

అలాగే కృష్ణాజిల్లా బందరు పంచాయతీ సమితిలో కేవలం రు. 150 లక్షల వరకు చేతికందే పంట నష్టపడిందని వార్తలు తెలుపుతున్నాయి. కృష్ణాజిల్లాలోని బీభత్సం అంచనాలకు మించిపోతూవుంది.

రేపల్లె తాలూకాలో దాళ్వాసాగు 70 వేల ఎకరాలలో చేసినారు, ఇందులో తుపానుకు ముందు 1000 ఎకరాల వంటఇంటికి చేరింది. 6 వేల యకరాల పంట కుప్పలు వేసియున్నది. మొత్తంమీద 60 వేల యకరాలు పూర్తిగా నీటిపాలైపోయింది. ఇందు మూలంగా 3 కోట్ల 60 లక్షలు నష్టమైనది.

పండ్లతోటలకు నష్టం

పోతర్లంక, చింతమోను, ఆముదాలంక, పెసర్లంక, ఇంకాతాలూకాలో వివిధప్రాంతాలలో వున్న అరటి, మామిడి, నిమ్మ, దొనకప్రత్తి, ఆకుతోటలు, కూరగాయలూ మొదలగు తోటలు 4 వేలు యకరాలు పూర్తిగా ధ్వంసమైనవి. ఇందు మూలముగా 3 కోట్ల 50 లక్షల రూపాయలు నష్టమైనవి. ఇందులో కౌలుకుచేసిన పేదరైతులు. వ్యవసాయ కార్మికులు గణనీయమైన సంఖ్యలో ఉన్నారు.

తాలూకా మొత్తంగా తుపానువల్ల 3000 పూరిళ్లు కూలిపోయినవి. ఇందువలన 6 లక్షలు నష్టమైనది.

ఉప్పుకొల్లూరు నష్టం

నిజాంపట్నం, కొత్తపాలెం మొదలగు గ్రామాలలో కొబ్బరాకులు విల్చి వేసిన ఉప్పు రాసులు లక్షలకొలది బస్తాలు సముద్రంలో కల్సిపోయినవి. ఇందువల్ల లక్షలలో నష్టముంటుంది.

వేటకువెళ్ళిన జాలర్ల జాడ తెలియని దుస్థితి

కొత్తపాలెం బస్తీలు 25నుండి తుపానుకు ముందు సముద్రంలో చేపలవేటకు వెళ్ళారు, తుపాను తదనంతరం ఇద్దరు మాత్రమేతిరిగి వచ్చారు. కొన్ని శవాలు దొరికినవు. గ్రామస్థులు కార్యవరం చేసుకొన్నారు. తక్కిన 18 మంది జాడ తెలియరాలేదు.

వారికుటుంబాలవారు పిల్లపిల్లన్నారు. నిజాంపట్నం ప్రాంతంలో చేప ఖరీదు గల వలలు ఆరవేసి వుండగా చాలావరకు కొట్టుకుని పోయినవి. వున్న కొన్ని వలలు చిరిగి ఏనికి రాయంతా పోయినవి. పెద్దపెద్ద వృక్షాలు వలలు జీవనాడి. అవి పోయినవి తరువాత తమకు దిక్కేదని పలవిస్తున్నారు. కనుక ఈ తాలూకాలో జరిగిన నష్టమునకు ప్రభుత్వం వెంటనే తగు దర్యాప్తు తీసికొనవలసి వుంది.

తెనాలి తాలూకాలో బీభత్సపు స్థితులు

రు 6 కోట్లు నష్టం

తెనాలి తాలూకాలో [illegible] వంట 25 వేల [illegible] ఇందులో [illegible] పోయినవి. [illegible] తాలూకాలో [illegible] దాళ్వాలు నష్టం [illegible] రూపాయలకు పైగా వుంటుంది.

పండ్లతోటలకు నష్టం

జాగర్లమూడి, అంగలకుదురు, చినపూడి, కొల్లూరు, లంకపూడులు, కొల్లిపర తదితర ప్రాంతాలలో అరటి, మామిడి, నిమ్మ, బత్తాయి, సపోటా, ఆకుతోటలు, ప్రత్తి పగైరా పెట్టుపైరులు 4 వేల ఎకరాలు నష్టపడినవి. ఇందుమూలంగా 3 కోట్ల 20 లక్షలకు పైగా నష్టం వాటిల్లినది.

కూరగాయల తోటల నష్టం

ఈ తాలూకాలో కూరగాయల తోటలు 00 యకరాలకు సంబంధించిన వంట నష్టపడినది. ఇందుమూలముగా 6 లక్షలు రూపాయలు నష్టం జరిగినది. ఈ నష్టంలో పేద రైతులు, వ్యవసాయ కూలీలు కౌలుకు తీసుకున్నవారు చాలామంది వున్నారు. ముఖ్యముగా చాలా నష్టపడినారు.

పసుపు సంపద నష్టం

గుంటూరుజిల్లా పల్నాడు తాలూకానుండి చేనులో ఇప్పుడిప్పుడే దున్నిన పెద్దయి గొర్రెలు, గేదెలు, ఆవులు 50 మరిపోయినవి. ఇందు మూలంగా 1 లక్ష 20 వేలు నష్టం జరిగినది. ఈ భారీ వర్షం మూలంగా పొలాల్లో, పుడుగులోవున్న ధాన్యము 50 వేల బస్తాల వరకు తడిసిపోయినవి, ఇందువల 1 లక్ష నష్టం వాటిల్లినది.

పసుపు నష్టము

దుగ్గిరాల, గుడివాడ, పుంచికలపూడి పరిసరాలలో, పండి అరబోసిన పసుపు 2 వందల పుట్ల వరకు తడిసి పోయినది. ఇందువలన కనీసం 1½ లక్షల రూపాయలు నష్టం జరిగింది.

కూలిన యిండ్లు

తాలూకాలో తుపాన్ మూలంగా అనేక గ్రామాలలో కూలిపోయిన ఇండ్లు 2500 వరకు వున్నవి. ఇందు నివసించు పేదలు, కూలీలు నిర్వాసితులై వున్నారు. వరదల వల్లనూ నిర్వాసితులు తీసుకొనవలసినంత కనీసం 24 లక్షలైనా కావలసి వుంటుంది.

చెట్టుపై పరిశ్రమకు నష్టం

[illegible] ప్రాంతంలో తుపానుబీభత్సం [illegible] ఇందు మూలంగా చాలా నష్టం జరిగినది.

కనుక తాలూకాలో జరిగిన ఈ అపారనష్టాలకు ప్రభుత్వం వెంటనే కలిగి తగు సహాయ కార్యక్రమాలకు తగు చర్యలు తీసుకొనవలసి వుంది.

తెనాలి, రేపల్లె తాలూకాలో తుపాను వ్యవహారం గూర్చి సంపాదకులు శ్రీ బొడ్డు కృపానందం నాయకత్వాన ఒక బృందం చర్చించింది.

పల్లు తాలూకా చర్యలలో శ్రీ కృపానందం [illegible] తెనాలి తాలూకా కమిటీ [illegible] శ్రీ లోకం వెంకటేశ్వరరావు [illegible] తుపానువల్ల పేదల యిళ్ళు 60 దాకా కూలిపోయి ప్రజలు నిర్వాసితులయినారు, దర్శపురం, దేవేంద్రపురం. కొత్త మాలపల్లి వ్యవసాయ కార్మిక పేటలు పూర్తిగా జలమయమై గృహములు, నివాసయోగ్యము కాక బజారులన్నీ 4 అడుగుల నీరు ప్రవహించుచున్నది. తుపానువల్ల గ్రామంలో పేదలకు సుమారు 25 వేల రూపాయల వరకు నష్టం జరిగింది.

తుపాను బాధితులకు ప్రభుత్వం నుండి సహాయం చేయించుట, మరియు గ్రామములో మిల్లుల వారి నుండి, రైతులనుండి సుమారు 18 బస్తాల బియ్యం వసూలుచేసి పేదలకు గ్రామకమ్యూనిస్టుపార్టీ, వ్యవసాయ కార్మికసంఘం; రైతుసంఘ కార్యకర్తలు సంపిణీ చేయుట జరుగుతున్నది. ప్రభుత్వం వారు పడిపోయినయిండ్లకు దనమువుంజూసి చేసి తోడ్పడవలసి, వర్షాలు ఉధిత రేవను, ఇంకా వారంవరకు నష్టమయి చేయవలసి నదిగా ప్రజలు కోరుచున్నారు.

సైన్యాన్ని వినియోగించాలని శ్రీ ప్రగడ కోటయ్య ప్రకటన

ఇటీవల తుపాను, వర్షం వలన అసంఖ్యాకంలైన గండ్లు పడి వరకు మూలమైన వాగులు, కొమ్మమూరు తెనాలి, దాని బ్రాంచీలను వెంటనే మరమ్మత్తు చేయుటకు ప్రభుత్వం అవలంబించదగు విధానాన్ని గూర్చి లోపల నష్టులు శ్రీ ప్రగడ కోటయ్య గారిలా తెలియజేస్తున్నారు.

బాపట్ల తాలూకాలో యింతటి విపరీతమైన వరదలు రావటానికి కారణం ప్రకృతి యొక్క వైపరీత్యానికి తోడు ప్రభుత్వం యొక్క నిర్లక్ష్యం కూడా వుందని చెప్పడం పొరబాటుకాదు. ఈ కారణంగా మొత్తం 800 చదరపు మైళ్ళ విస్తీర్ణం బాపట్ల, రేపల్లె తాలూకాలలో నీట మునిగిపోయింది.

ఇందుకు తోడుగా గుంటూరు డివిజన్ లోని వందల కొలది చెరువులు గండ్లు తెగిపోయినవి. ఈ మొత్తం వరద, వాగుల నీరును తీసుకొని, మరికొన్ని వందల మైళ్ళ లోని ముడుగుకు కలుపుకొని లొంపేరు మూడు మార్గాల ద్వారా పాత లొంపేరు, వేటపాలెం స్ట్రెయిట్ కట్, పేర్లి) సముద్రంలోకి పోవాలి. సాధారణ పరిస్థితులలోనే యీ ముడుగుగుండా యిన్నింటినీ సముద్రంలోకి నెట్టివేసే శక్తి లొంపేరుకులేకని మేము చాలా కాలంగా చెప్పుచుండిన వాదాన్ని. 1964 వరదల అనంతరం నియమించబడిన మిశ్రాకమిటీ కూడా నొక్కివక్కాణించింది.

మేము సూచించిన విధంగా వేటపాలెం స్ట్రెయిట్ కట్‌ను కుందేరులో కలుపుకుండగా నేరుగా సముద్రంలోకి పొడిగించాలని, పమ్మూరు వాగు నీటిని, లొంపేరు అదనపు నీటిని తరలించటానికి ఈపూడుపాలెం ప్రక్కగా సముద్రంలోకి మరొక స్ట్రెయిట్ కట్‌ను తీయాలని మిశ్రాకమిటీ చెప్పింది.

ఈ 5 సంవత్సరాల కాలములో మన ప్రభుత్వం ఈ పనిని చేపట్టకపోగా, ప్రతి యేటా పై ముడుగు కాల్వలను చేయవలసిన మరమ్మత్తులనుకూడా చేయించలేదు.

అడేమి అని అడిగితే లొక్కువంటే డబ్బులేదని ప్రభుత్వాధినేతలు. ప్రభుత్వాధికారులు సమాధానం చెప్పటం అలవాటైపోయింది.

మిశ్రా కమిటీ సిఫార్సు చేసినమేరకు లొంపేరు అభివృద్ధి జరిగివుంటే ఈరాను యింతటి బీభత్సం జరిగివుండేది కాదు.

ఏదో రూపంలో నష్టపడని కుటుంబం కానరాదు.

ముడుగు కాల్వలను మిశ్రా కమిటి సిఫార్సుల మేరకు మరమ్మత్తులు చేసి, అభివృద్ధి చేయటాన్ని యీనాటి సహాయక కార్యక్రమం క్రింద తీసుకోవాలి. అందుకయ్యే డబ్బు లేదని చెప్పి మామూలు మాటను వుక్కటు నెట్టి, కావలసిన డబ్బు యింగానైనా సేకరించి, పనికి పూనుకోవాలి. ధైర్యసేత సెన్సుకోలు యిదానాన్ని తీర్చుకోవచ్చు గదా: ప్రభుత్వం యిందుకు పూనుకుంటుందా: లేకయేతో జాతీయక సహాయం చేసి, చేతులు కడుక్కొనే విధానం అవలంబిస్తుందా చూడాల్సి ఉంది.

మామూలు పరిస్థితులలో యిప్పటికే వరి విత్తనాలు పెడతాల్సి వుండేవారు. జూన్ మొదటి వారం నుండి వరినాట్లు ప్రారంభించేవారు. ఇప్పుడు కొమ్మమూరు కాల్వ దాని బ్రాంచీలను అసంఖ్యాకములైన గండ్లు పడివున్నాయి. తోటవారిపాలెం వంపింగ్ పథకం తాలూకు వంపుధావనం నీళ్ళలో వుంది. దాని మెయిన్ చానల్ గండ్లుపడి, సిమెంట్ కాంక్రీటు ఎంబాంక్‌మెంటు కొట్టుకొని పోయింది.

మినిరిన ఇరిగేషన్ చానల్స్ పరిస్థితి ఇంతకంటె మెరుగుగా లేదు. అవలు యిప్పుడున్న నీరు పూర్తిగా సముద్రంలోకి పోవడానికి మరొక రెండు మార్గాలైనా పట్టుతుంది. తర్వాత భూమిఆరాలిఅతర్వాతగానిమరమ్మత్తు పనులు ప్రారంభించడం సాధ్యంలేదు. మామూలుగా ఏ పార్టుమెంటు అవలంబించే కార్యక్రమం ప్రకారం అయితే ఆలస్యం అవుతుంది.

అందువలన యీ కార్యక్రమాన్ని మిలటరీ ద్వారా డిపార్టుమెంట్ పర్యవేక్షణ క్రింద చేయించాలి. ఖుమ్మంగాను మద్రాసు పోర్ట్ అండ్ మైనర్సు యూనిట్‌ను యిందుకు వినియోగించుకోవాలి. ఇట్టి కార్యక్రమములో వారికి అనుభవం వుందని చెప్పుతున్నారు.

కావున ప్రభుత్వం ఖర్చు విషయం వెనుకటి పై నూనన మేరకు కొమ్మమూరు కాల్వ, దాని బ్రాంచీల మరమ్మత్తు, కార్యక్రమమును జాన్ లోగా పూర్తిచేయించి జూలై మొదటి వారంలోపైనా వరినాట్లు నుగిసే విధంగా చేయవలెగింద్రారి.

బందరు సమితిలో రు. 150 లక్షల పంటనష్టం

ఇటీవల సంభవించిన తుపాను వలన [illegible] పంటలకు [illegible] నష్టం [illegible] అంచనా [illegible] ఈ సమితిలో [illegible] పంటలు మరియు [illegible] పంటలకు [illegible] నష్టం [illegible] ప్రజలకు [illegible] ఇంకా [illegible] ఇప్పటికీ [illegible] నష్టపడినవి. [illegible] 2,0056 [illegible] దాళ్వా పరిస్థితులలో తుపాను ప్రారంభమయ్యే [illegible] 40 [illegible] పంట [illegible] ఇంకా [illegible] 1748 [illegible] మరియు 3604 [illegible] 14884 [illegible] ఇంకా [illegible] [illegible] పంటలు [illegible] పంటలు [illegible] ఇప్పటికీ [illegible] ఇప్పటికీ [illegible] ఇప్పటికీ

రాష్ట్రపతి అధికారాలు

కేంద్ర న్యాయశాఖమంత్రి శ్రీ మీనన్ వివరణ

న్యూఢిల్లీ, మే 28

కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్రపతిస్థానీయం తమదే అవకాశం ఏర్పడి రాజ్యాంగంలో కేంద్ర న్యాయశాఖమంత్రి శ్రీ గోవింద మీనన్ గురువారం చెప్పారు.

గురువారి ఆలిండియా రేడియో జాతీయ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ విషయం చెప్పారు.

రాష్ట్రపతి, బ్రిటన్ రాజులా కాని రాణిలా గాని మంత్రి మండలి సలహా లేకుండా ఏ పాలనను నిర్వహించలేని అన్నారు.

శాసనకార్యక్రమంలో రాష్ట్రపతి అధికారాలు కేంద్రరాష్ట్ర సంబంధాలు, ఎన్నికల పరిధులు ప్రకటించడం విరివేయడం ఎన్నికల ప్రధాన అధికారికి హక్కు వుందా లేదా అన్న విషయంమీద, మధ్యపాన నిషేధం, అస్పృశ్యతపై ఎలక్టోరేట్ నిషేధంపై తీసుకొన్న తర్కంమీద వ్యతిరేక విశేషరుల అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం చెప్పారు.

సాయుధ బలగం సర్వసైన్యాధ్యక్షుడుగా రాష్ట్రపతి వదని జాతీయతకు చిహ్నమనీ, సాయుధ బలగం సాయంతో దేశాన్ని పరిపాలించే ప్రత్యేక అధికారాలు ఆయనకు లేవని శ్రీ మీనన్ అన్నారు.

రాజాగానీ, రాణిగానీ మంత్రిమండలి సాయం లేకుండా పనిచేయలేని బ్రిటన్ సాంప్రదాయం కేంద్రరాష్ట్రాలకు వర్తించదని శ్రీ మీనన్ చెప్పారు.

కొన్ని పరిస్థితులలో రాష్ట్రాల్లో మాత్రమే రాష్ట్ర పరిపాలన విరించే నిబంధన రాజ్యాంగంలో వుందని అన్నారు.

కేంద్ర - రాష్ట్ర సంబంధాలపై ప్రస్తుతం తలెత్తుతున్న కొట్లాటలను తొలగించడానికి దేశద్యాపితంగా తర్క అవసరమన్న అంశం మంచిదేనని ఆయన అంగీకరిస్తూ ఏ రాష్ట్రానికి చెందిన రాజీలు మరుగుపరుచేజా, వాటి దేనికి రాజ్యాంగ సవరణ కోరుతున్నారో తెలియజేయలేక పోయారని అన్నారు.

కేంద్ర - రాష్ట్ర ఆర్థిక సంబంధాలను గురించి వివరిస్తూ ఆయన శాశ్వత ఆర్థిక కమిటీని ఏర్పాటు చేయాల్సిన మాదనకు ఆయన సమాధానం ప్రకటించారు. వస్తువులంగా ఇన్ని నిష్టంగా తెలిపేటట్టుగా. రాజ్యాంగంలోని 7వ షెడ్యూల్‌ను సవరించడానికి వ్యర్థమైన అవకాశం లేదనిఆయన అన్నారు.

కేంద్రానికన్న రెవిన్యూ వనరులలో ఏఒక్కదానిని రాష్ట్రాలకు బదిలీచేసే విషయానికి సంబంధించి ఏవిధిప్రాయం రానీ రాదనీ అలా చేస్తే అనేక యితర రాష్ట్రాలు దారిద్ర్యంలో చిక్కుకుంటాయని తెలిపారు.

కేంద్రంనుండి రాష్ట్రాలకు ఆదాయపు పన్ను బదిలీచేసే విషయానికి సంబంధించి పశ్చిమ బెంగాల్ ఉపముఖ్యమంత్రి కేరళ ముఖ్యమంత్రి ఒక ఒప్పందానికి వస్తారని తాను గట్టిగా చెప్పగలనని అన్నారు.

ప్రాథమిక హక్కులను సవరించడానికి పార్లమెంటుకు అధికారాలు కలిగించే బిల్లు పాయే బిల్లుకు సంబంధించి ప్రభుత్వ ఒత్తిడి ఎలాంటి మార్పు లేదని ఆయన అన్నారు.

మద్యపాన నిషేధం

మద్యపాన నిషేధం విజయవంతంఅయిన విషయమై లేదాభిప్రాయా లున్నాయని తెలియజేస్తూ అనేక రాష్ట్రాలలో మద్యపాన నిషేధం అమలుపరచే తట్టాలు అమలుపరచే విషయంలో కొంత నిర్లక్ష్యత కల్పిస్తున్నదని ఒక నివేదికలో తెలియచేయబడిందని అన్నారు.

ఎలియపెరుమాళ్ కమిటీ నివేదికను ప్రస్తావిస్తూ అస్పృశ్యతను ఎక్కువగా పాటిస్తున్న విషయం నిజమేనని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాల హాస్టళ్ళలో షెడ్యూల్ కులాల విద్యార్థులను చేర్చుకోవడంలేదని అన్నారు.

అస్పృశ్యతను పాటించినవారికి కఠినశిక్ష విధించేందుకు కేంద్రం తట్టం తయారు చేయాలన్న ప్రతిపాదనకు తను సుముఖమేనని అన్నారు.

అవసరమైతే ఎన్నికల ప్రధాన అధికారి ఎన్నికల వలిళాలను శాశ్వతంగా నిలుపుదల చేయవచ్చునని అన్నారు.

వేసంలో 617 పట్టణాలకు బ్యాంకింగ్ సౌకర్యాలు లేనిస్థితి

కొలంబో, మే 27

భారతదేశంలో 1961 లెక్కల ప్రకారం 2,700 పట్టణాలు వున్నవి. వాటిలో 617 పట్టణాలలో వాణిజ్య బ్యాంకులు లేవని రిజర్వు బ్యాంకు 1969 ఏప్రిల్ నాటి వరకు సేకరించిన వివరాలనుబట్టి తెలుస్తోంది.

611 పట్టణాలలో, 173 పట్టణాలలో మాత్రం సహకార బ్యాంకులు వున్నవి.

10 వేల జనాభాగల 158 పట్టణాలలో వాణిజ్య బ్యాంకులులేవు. వీటిలో 28 పట్టణాలలో మాత్రం సహకారబ్యాంకులు వున్నాయి

సహకార బ్యాంకులుగల 15 పట్టణాలలో బ్యాంకు కార్యాలయాలను ఏర్పాటు చేయుటకు నిధిని వాణిజ్య బ్యాంకులకు రిజర్వుబ్యాంకు లైసెన్సులు ఇచ్చింది. ఇంకా 15పట్టణాలలో బ్రాంచీలను ఏర్పాటు చేయుటకు వాణిజ్య బ్యాంకులకు అనుమతి యిచ్చింది.

10 వేల జనాభాగల 106 పట్టణాలలో బ్యాంకు కార్యాలయాలను స్థాపించుటకు యింకా అవకాశముంది.

10 వేల జనాభాకు తక్కువగల పట్టణాలు 481 వున్నాయి. వీటిలో 145 పట్టణాలలో సహకార బ్యాంకులు వున్నవి. సహకార బ్యాంకులు గల 33 పట్టణాలలో బ్యాంకులను స్థాపించుటకు వాణిజ్య బ్యాంకులకు రిజర్వు బ్యాంకు లైసెన్సులను యిచ్చింది. 10 వేల జనాభాకు తక్కువగల 61 పట్టణాలలో బ్యాంకు కార్యాలయాలను కలుగజేయుటకు రిజర్వుబ్యాంకు వాణిజ్య బ్యాంకులకు లైసెన్సు లిచ్చింది.

'ముఖ్యమంత్రి గద్దె దిగాలి'

పి. ఎస్. పి. అధ్యక్షులు శ్రీ ఎన్. జి. గోరే సూచన

న్యూఢిల్లీ, మే 29

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నిజాయితీపరుడైనట్లయితే వెంటనే పదవినుండి తొలగాలని ఆంధ్రవారి తెలంగాణా సమస్యను పరిశీలించాలని పి. ఎస్. పి అధ్యక్షులు శ్రీ ఎన్. జి. గోరే నేరుయిక్కడ పత్రికల వారితో అన్నారు.

ప్రదేశాస్వాతంత్ర్యంలో డిమాండ్లను అమోదించాలని కోరే హక్కు ప్రజలకు వుంటుందనీ, వారిని నిష్పక్షపాతంగా పరిశీలించాలనీ ఆయన అన్నారు.

టెలిఫోన్ లైన్లకు అంతరాయం

చిట్‌గిద్ద - గోళ్లగూడా రైల్వేస్టేషన్ల మధ్య

హైదరాబాదు, మే 28

సికింద్రాబాదు-వాడీ సెక్షన్‌లో చిట్‌గిద్ద, గోళ్లగూడా స్టేషన్ల మధ్య టెలిఫోన్ లైన్లను నేడు కొందరు దుండగులు తెగకొట్టడంవల్ల, టెలిఫోన్ వార్తాసౌకర్యాలు పూర్తిగా నిలిచిపోయాయి.

దుండగులు జరిపిన యీ చర్యవల్ల తర్కవల్ల మద్రాస్ - హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ సుమారు గంటా 42 నిమిషాలు ఆలస్యమై పోయింది.

న్యూఢిల్లీ-వదీల్ ఎక్స్‌ప్రెస్ సికింద్రాబాదు వద్ద సుమారు 3 గంటలు నిలిచి పోయినది. సికింద్రాబాదు వద్ద మద్రాస్ ఎక్స్‌ప్రెస్సుకు ఢిల్లీవెళ్ళే బోగీలను తగిలించవలసి వున్న దృష్ట్యా యీ ఆలస్యం జరిగింది.

పైరూలో ప్రేలుడు

24 మంది దుర్మరణం

లిమా (పెరూ), మే 28

దక్షిణ పెరూలోని అరేక్విపా నగరానికి సమీపంలోని ప్రేలుడు సామగ్రి కర్మాగారంలో ప్రేలుడు సంభవించి 24 మంది మరణించినట్లు తయారవుతున్నారు. మరో 50 మంది గాయపడినట్లు తొలివార్తలు తెల్పుతున్నవి.

ప్రేలుడు సంభవించిన ప్రాంతానికి సుమారు 500 మీటర్ల దూరంలో మానవ అవశేషాలు పడివున్నవి.

కిటికీలలోని మృతదేహాల గాలింపుకొరకు పైకుటుంబాలను, అగ్నిమాపకదళాలను నిలిపివేశారు.

ప్రేలుడు జరిగిన సమయంలో ఫ్యాక్టరీలో ఎంతమంది వున్నదీ తెలియలేదు.

రాజ్యసభ రద్దుకు ఎస్.ఎస్.పి వ్యతిరేకత

న్యూఢిల్లీ, మే 28

రాజ్యసభ రద్దుకు ఎస్. ఎస్. పి వ్యతిరేకమని శ్రీ మధులిమాయే చెప్పారు. అయితే రాష్ట్రాలలో సమగ్రపరిచే విషయంలో అందుకు విస్తృతమైన అభిప్రాయాలను ఆయన వ్యక్తం చేశారు.

రాజ్యసభ కాపాడ మంచిదికి వ్యతిరేకమని మధులిమాయే, లోక్‌సభ ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తున్నట్లుగా, రాజ్యసభ రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నదనీ ఆయన పేర్కొన్న ఇర్కుడ వ్యతిరేకా గోష్ఠిలో చెప్పారు. అయితే కాపాడ మంచిదనా అలా కాదని, వాటి రద్దుకు రాజ్యాంగంలోనే వసతం సూచించబడిందన్నారు.

పారిశ్రామికాభివృద్ధి

పెంపక క్షేత్రం

అస్ట్రేలియా సాయంతో ఏర్పాటు

న్యూఢిల్లీ, మే 28

హరియానాలోని హిస్సార్ ప్రాంతంలో అస్ట్రేలియా సహకారంతో గొర్రెల పెంపక క్షేత్రాన్ని ఏర్పాటు చేయుటకు వీలుగా ఉభయ దేశాలమధ్య ఒప్పందం కుదిరింది.

భారత దేశంలోని మాంసపుపుష్టి వున్న గొర్రెలను పెంచటమే ఈ క్షేత్రంయొక్క ముఖ్య అభివృద్ధి కరమగు చేయరకం ప్రధానోద్దేశ్యం.

అస్ట్రేలియా ప్రభుత్వం ఈ పథకానికి కావలసిన సాంకేతిక సహాయాన్ని ఇస్తుంది. ఈ పథకానికి సంబంధించిన వివరాలను మరుసటి రోజు ఢిల్లీలో విడుదల చేస్తున్నారు.

ఈ ప్రాజెక్టు భారత - అస్ట్రేలియా సహకార పెంపక కేంద్రం అని పిలవబడుతుంది. ఈ ప్రాజెక్టు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ గొర్రెల పెంపక కేంద్రాలలో సంకరజాతి గొర్రెలను అభివృద్ధి చేసేందుకు ఆస్ట్రేలియాలో పెంపక "కోలియోడేల్" అనే గొర్రెలను సరఫరా చేస్తుంది.

జంటనగరాల ప్రజలకు అభినందనలు

హైదరాబాద్, మే 28

జంటనగరాలలో గొర్రెపై ఆంక్షలారేపిన తర్వాత మాంసపుకిలుంచడగల ప్రజలకు అందించినందుకుగా వినియోగదారులకు అభినందనలు తెలియజేసింది. ఉర్దూమాట్లాడే ప్రాంతాలలోప్రచారం చేసినందుకు హైదరాబాద్ మేయరు శ్రీ బషీర్ బాయికు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేసింది.

'సోనా' ఎరువు నా వరికి

ఎలా తోడ్పడిందో మరోమారు చూడండి!

రెండు విధాల పనిచేసే యీ సోనా వల్లనే పుష్కలంగా పండించి, బాగా ఎలా ఆర్జించుకుంటున్నానో తెలుసా



SONA

సోనా (కాల్షియం అమోనియం నైట్రేట్ 25%/.N) పైర్లు ఏపుగా పెరుగుటకు మంచి శక్తివంతమైన ఎరువు.

హిందుస్థాన్ ఫర్టిలైజర్స్ & కెమికల్స్ లిమిటెడ్ HINDUSTAN FERTILIZERS LIMITED హిందుస్థాన్ స్టీల్ లిమిటెడ్ 4, [illegible]

నిర్ణీత వ్యవధికంటే ముందే బొకారో ఉత్పత్తి

కేంద్ర ఉక్కుశాఖ మంత్రి వివరణ

పాట్నా, మే 28

అనుకున్న దానికంటే ముందుగానే బొకారో ఉక్కు కర్మాగారం ఉత్పత్తులు ప్రారంభించడం మొదలెడుతుందని బీహారు ముఖ్యమంత్రి శ్రీ హరిహరసింగ్‌కు కేంద్ర ఉక్కు, భారీ యింజనీరింగ్ శాఖామంత్రి శ్రీ సి.యం.పూనాచా నేడు హామీగా నిచ్చారు.

బొకారో ఉక్కు కర్మాగారానికి సంబంధించిన సమస్యలపై మాట్లాడడానికి శ్రీ పూనాచా బీహార్ వెళ్ళారు. ఈ ప్రాజెక్టులు సక్రమంగా పనిచేసేలాగా రాష్ట్రప్రభుత్వం చూడాలని శ్రీ పూనాచా శ్రీ హరిహరసింగ్‌ను కోరారు.

ప్రభుత్వ పరిశ్రమలలో శాంతి భద్రతలు కాపాడటానికి పోలీసు భద్రతా కార్యక్రమాలు పటిష్టం చేసే అవకాశాన్ని గురించి మంత్రి చెబుతూ, యీ కర్మాగారంలోకి రాకపోకలపై ఆంక్ష పెట్టి, దీనిని విశిష్ట ప్రాంతంగా ప్రకటించాలని చెప్పినట్లు కానిపించబడుతోంది.

బొకారో ఉక్కు కర్మాగారాన్ని పోలీసుతో ప్రకటించి తగినంత పోలీసు సిబ్బందితోపాటు ఒక సూపరింటెండెంటును కూడా ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. ప్రస్తుతం యిక్కడ 3 పోలీసు స్టేషను లున్నాయి. ఒక ఇన్‌స్పెక్టర్, యిద్దరు సబ్ ఇన్‌స్పెక్టర్లు ఉన్నారు.

ఈ ప్రాంతంలో ఏర్పాటు చేయబోయే పోలీసు పోలీసు సిబ్బంది పటిష్టవంతంగా వుండాలని ఆయన సూచించారు.

ఇక్కడి చేతివృత్తుల శాంతిభద్రతలు పరిరక్షణకు కావలసిన పూర్తి అధికారాలు కలిగి వుండాలని మంత్రి సూచించారు. ఒకటేగాక ఇన్‌స్పెక్టరును కూడా నియమించాలని సూచించబడింది.

బొకారో, శాంతి కర్మాగారాలలో అసంతృప్తి పరిశ్రమలు స్థాపించే విషయం స్థానిక ప్రజలకు బాధ్యతగల్పిన చర్యలలోపల్పినట్లు కానిపించబడుతుంది.

రైల్వే అధికారులతో కేంద్రమంత్రి చర్చలు

రైల్వేమార్గాలమరమత్తులపై

హైదరాబాద్, మే 29

తుఫాను వల్ల హైదరాబాద్. విజయవాడ డివిజన్లలో రైలు మార్గాలకు ఏర్పడినగండ్ల మరమ్మత్తుల గురించి రైల్వేశాఖ పేటమంత్రి శ్రీ పరమేశ్ మోహన్ దక్షిణ మధ్య రైల్వే అధికారులతో చర్చించారు.

శ్రీ పరమేశ్ మోహన్ ఢిల్లీనుండి విమానంలో నిన్న యిక్కడికి వచ్చారు. ఈరోజు విజయవాడ వెళ్ళి డోర్నకల్, విజయవాడ సెక్షన్లలో రైల్వే మార్గాలకు ఏర్పడిన గండ్లను పరిశీలిస్తారు. శుక్రవారంనాడు దీనాల, చీరాల గంటాల దగ్గర రైల్వే మార్గాలకు జరిగిన నష్టాన్ని పరిశీలిస్తారు.

శనివారం సికింద్రాబాద్‌నుండి, అదేరోజు సాయంత్రం ఢిల్లీకి వెళతారు.

రు.6 కోట్లు సాయానికై కేంద్ర ప్రభుత్వానికి అభ్యర్థన

న్యూఢిల్లీ, మే 30

ఇటీవల సంభవించిన తుఫానువల్ల దెబ్బతిన్న కోస్తా జిల్లాల రైతులు డిసెంబరులో వచ్చే పంటకాలం వరకు ఎడుర య్యే యిబ్బందులను తట్టుకొనే నిమిత్తం వ్యవసాయిక తక్కావీ రుణాల రూపంలో సహాయం చేయటానికి 6 కోట్ల రూపాయలను వెంటనే మంజూరుచేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ దేశాయ్‌కి ప్రాసిన లేఖలో పై విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి లేఖను రాష్ట్ర రెవిన్యూబోర్డు సభ్యుడు శ్రీ గురుపాద స్వామి ఉపప్రధానికి అందజేశారు.

తుఫాను బాధితుల సహాయార్థం కేంద్రం మంజూరుచేసిన కోటి రూపాయలు చేరిన అనంతరం, కేంద్రం అదనపు నిధులను అందజేయగలదని శ్రీ దేశాయ్. శ్రీ గురుపాదస్వామికి హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది.

జనరల్ మానెక్ షా ఢిల్లీ ఆగమనం

న్యూఢిల్లీ, మే 30

నాల్గు సంవత్సరాలపాటు తూర్పు మండల కమాండర్‌గావున్న లెఫ్టినెంట్ జనరల్ మానెక్ షా నేడు పుణెకు ఢిల్లీ వచ్చారు. శ్రీ మానెక్‌షా త్రివిధ సర్వసైన్యాధ్యక్షుడుగా పదవీబాధ్యతలను స్వీకరిస్తారు. శ్రీమతి మానెక్‌షా మామా ఆయుధాలతోపాటు మధ్యప్రదేశానికి వెళ్లారు. ఆయనను కలకత్తాలో ఘనంగా వీడ్కోలు యివ్వబడింది.

వీడ్కోలు పెరేడును శ్రీ వి. డి. భాగడ్ నిర్వహించారు. ఈ కవాతును తిలకించారు. సీనియర్ సైనికులు నౌకా సైనికాధికారులు అధిష్ఠాయంలోని అధికారులు వీక్షించారు.

ఆయన గౌరవార్థం 9 సార్లు తుపాకులు పేల్చారు.

అపోలో త్రయానికి సోవియట్ శుభాకాంక్షలు

మాస్కో, మే 27

అపోలో-10 యాత్రికులకు సోవియట్ పత్రికలు, రష్యన్ ప్రజలు ప్రశంసలను అందించారు.

"అంతరిక్ష విజయాల పరిధిలో మరో స్పష్టమైన మైలురాయిని మానవులు అధిగమించారు" అని ప్రావ్దా వ్రాసింది.

అమెరికన్ అన్వేషణ, అంతరిక్ష యాత్రికుల విజయాలు మహోన్నత మైనవని అకాడెమిషియన్ లియోనిడ్ సెడోవ్ ప్రావ్దాలో వ్రాసారు.

అమెరికన్ అన్వేషణ, అంతరిక్ష యాత్రికుల, కార్యక్రమం సోవియట్ ప్రజల శుభాకాంక్షలను తెలుపుతున్నారు. అంతరిక్ష అన్వేషణ శాంతియుత పరిధానంలో మరిన్ని విజయాలు సాధించాలని కాంక్షిస్తున్నారు." అని లియోన అన్నారు.

ఒక భవనానికి నిప్పు

హైదరాబాద్, మే 28

తెలంగాణా ఉద్యోగసంఘాలకు అనుబంధంగా ఉన్న ఒక సంస్థకు కిత్సాగ్రామంలో రెసిడెంట్ ఎడిటర్ గా పనిచేస్తున్న ఒక వ్యక్తి నిప్పుపెట్టాడు. ఆదివారం కార్యాలయం ఒకటి ఇంతకు ముందు ఈ భవనంలో పనిచేస్తూ వుండేది. పరదేశం మీదుగా, కిటికీలు, తలుపులు కాలిపోయినట్లు అగ్నిమాపక సిబ్బంది వెల్లడించారు.

హైదరాబాద్ కార్పొరేషన్ సభ్యుని ఇంటికి నిప్పు

ప్రత్యేక తెలంగాణా వాదుల దుశ్చర్య

హైదరాబాద్, మే 28

నుమనిసిపల్ కార్పొరేషన్ సభ్యుడు, స్థానికుడు మరియు ఎమ్.ఎల్.సి. పైత్యమ్యనారాయణ ఇంటికి నేటి తెల్లవారు జామున 100 మంది ప్రవేశించి, ఇంటికి నిప్పు పెట్టినట్లు తెలియవచ్చింది.

తెలంగాణాను ప్రత్యేక రాష్ట్రం ప్రతిపత్తి ఇవ్వాలన్న వాదనను వ్యతిరేకిస్తున్న ఆంధ్ర ప్రదేశ్ సమైక్యసంఘంలో శ్రీ యాదగిరి క్రియాశీలక కార్యకర్తగా పనిచేస్తున్నారు.

శ్రీ యాదగిరి ఇంటిపై దాడి జరిపిన ఆ వ్యక్తులు కిటికీలపై రాళ్ళు విసిరారు. 3 పెట్రోల్ పాకెట్లు గాయాలు తగిలాయి. ఉస్మానియా యూనివర్శిటీని మూసి పునః ప్రారంభించాలని, పరీక్షలు నిర్వహించాలని కోరే ఒక విద్యార్థి వర్గానికి, వాటిని వ్యతిరేకించే మరొక వర్గానికి మధ్య చెలరేగిన చిన్నపాటి ఘర్షణ తరువాత ఈ దాడి జరిగింది. పరీక్షలు కొనసాగిస్తే కోరేవారు లేదీ హైదరాబాద్ నుండి ఊరేగింపు జరుపుతూ యూనివర్శిటీ వరకు వెళ్ళారు.

నాయకులుగా వర్గ ప్రత్యేక తెలంగాణా అనుకూల వర్గమైన కొంతమంది విద్యార్థులు ఊరేగింపుకు రాళ్లు రువ్వారు. ఈ దాడిని ఉత్పన్నమైనది. వారిని తరిమి కొట్టారు.

సమైక్య సంఘం అధ్యక్షుడైన ఒక ఊరేగింపు యూనివర్శిటీవరకు వెళ్ళి అక్కడ ఒక సమావేశం జరిపారు. వైస్ ఛాన్సలర్ డాక్టర్ రావాడి సత్యనారాయణ అధ్యక్షత వహించారు.

యూనివర్శిటీ ఆవరణలో సభ ముగిసిన తర్వాత శ్రీ యాదగిరి, తెలంగాణా ఎన్.జి.వో. అసోసియేషన్ సభ్యుడైన గోపాల్ అనే ఒక వ్యక్తికి మధ్య ఘర్షణ జరిగింది. ఎన్.జి.వో. అసోసియేషన్‌కు చెందిన వ్యక్తులు ఉదయం పూట తన ఇంటిపై దాడి జరిపి, నిప్పుపెట్టారని శ్రీ యాదగిరి ఆరోపించారు. శ్రీ గోపాల్ ఇది అబద్ధమని, పూర్తిగా విరోధమని ఖండించారు. పోలీసుల జోక్యంతో పరిస్థితి విషమించకుండా రక్షించబడింది.

దీనికిముందు ప్రజా సమైక్యతా సంఘం అధ్యక్షులు శ్రీ డి. ప్రతాపరెడ్డికి, జయా మున్సిఫ్‌కాన్ అనే ఒక పోలీసు అధికారి మధ్య వివాదం జరిగింది. పూరేగింపులో ఒక కొనసాగ సంతు విద్రోహశక్తులు కవిసిందనంతో, పోలీసు అధికారి వాళ్ళను వెంబడించమని కోరాడు.

తర్వాత వాళ్ళు శ్రీ ప్రతాపరెడ్డి వద్దకు వెళ్ళి పూరేగింపులో చేరడానికి అనుమతి కోరడం, పోలీసు అధికారి అందుకు అభ్యంతరం చెప్పడంతో ఉభయుల మధ్య మాటలు పెరిగాయి.

దాడి వివరాలు

ఆందోళనకారులు తన ఇంటిపై దాడి జరిపినప్పుడు మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ యాదగిరి ఇంట్లో లేరు. లోపల గడియపేసి ఉన్న డ్రాయింగ్ రూమ్ తలుపులను బలవంతంగా బద్దలుకొట్టి, లోన ఉన్న ఫర్నీచర్లకు నిప్పు పెట్టారు. మంటలు వెంటనే ఆర్పివేయబడ్డాయి.

మంగోలియాలో పొడ్గోర్నీ

(మాస్కోలో విలేకరి మహమ్మద్ అలీఖాన్)

మాస్కో, మే 28

సోవియట్ అధ్యక్షులు పొడ్గోర్నీ మంగోలియాలో అధికార పర్యటన జరిపేందుకు మంగోలియా రాజధాని ఉలాన్‌బాటార్‌కు నేడు వచ్చారు.

మంగోలియాను చెందిన ప్రముఖ నాయకులు ఆయనకు స్వాగతం చెప్పారు. ప్రత్యేక సోవియట్ మంగోలియాల మధ్య సన్నిహిత సంబంధాలున్నాయి. పరస్పరం అర్థం చేసుకొంటున్నాయి. రెండు దేశాలు సన్నిహిత సహకారాలు అందజేసుకొంటున్నాయి.

పెట్టుబడిదారీ విధానాన్ని త్రోసిపుచ్చి విజయవంతంగా సూతన జీవితాన్ని రెండు నిర్మించగలరో సూతనంగా స్వాతంత్ర్యం పొందిన దేశాలకు మంగోలియా ఉదాహరణ అని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక ప్రావ్దా నేడు వ్రాసింది.

మంగోలియా 1940 లో సంవత్సరానికి ఎంత ఉత్పత్తి చేసిందో యిప్పుడు అంత ఉత్పత్తిని ఒక మాసంలోనే చేస్తున్నది.

గత 10 సంవత్సరాల వ్యవధిలో చూసుకొంటే గోధుమ ఉత్పత్తి 30 శాతం పెరిగింది. మంగోలియాను చైనాతో పోలిచిన సరిహద్దులుంది. చైనా మంగోలియా పై వత్తిడి తెస్తూ నానాహింసలు పెడుతున్నది. చైనా సరిహద్దు సంఘర్షణలను తెప్పిస్తున్నది. మంగోలియా, చైనా పూర్వపు సామ్రాజ్యంలో భాగమేనని చైనా వాదిస్తున్నది.

కొరియా ప్రజాతంత్ర రిపబ్లిక్ పర్యటన ముగించుకొని పొడ్గోర్నీ విన్న మంగోలియా వచ్చారు. పర్యటన అనంతరం సోవియట్, కొరియా ప్రజాతంత్ర రిపబ్లిక్‌లు ఒక సంయుక్త ప్రకటన విడుదలచేస్తూ పొడ్గోర్నీకిమ్ ఇల్ సేన్‌తో స్నేహపూర్వక వాతావరణంలో చర్చలు జరిపారని తెలిపారు.

ఉభయ దేశాల మధ్య సర్వతోముఖమైన సహకారం వున్నందుకు సంతృప్తిని ప్రకటించాయి.

దక్షిణకొరియాను ఆక్రమించుకున్న అమెరికాను ఉభయ దేశాలు ఖండించాయి శాంతియుతంగా ఉత్తర, దక్షిణ కొరియాలను విలీనం చేయాలని డిమాండ్ చేశాయి. సామ్రాజ్యవాదుల కుయుక్తులవల్ల అక్రమముత్తలై మెలగాలని తెలిపాయి.

మార్క్సిజం, లెనినిజం ప్రాతిపదికపై సోషలిస్టు రాజ్యాంధ్య ఐక్యత కావాలని తెలిపాయి. సంయుక్త ప్రకటనలో జెకోస్లోవేకియా సమస్యనుగానీ, మాస్కోలో జరుగనున్న ప్రపంచ కమ్యూనిస్టు మహాసభ విషయాన్నిగానీ ప్రస్తావించలేదు.

సోషలిస్టు శిబిరం, కమ్యూనిస్టు ఉద్యమం ఐక్యత సాధించడానికి పార్టీల మధ్య సత్సంబంధాలు పెంచాలని తెలిపాయి.

పూర్తి స్వాతంత్ర్యం, పరస్పర గౌరవం, ఇతరుల అంతరంగిక విషయాలలో జోక్యం స్నేహపూర్వక సహకారం అన్న సూత్రాలను పాటించాలని స్పష్టం చేశాయి.

సోవియట్ యూనియన్‌లో పర్యటించవలసిందిగా పొడ్గోర్నీ అందజేసిన ఆహ్వానాన్ని కొరియా ప్రజాతంత్ర రిపబ్లిక్ అధ్యక్షులు అంగీకరించారు. పొడ్గోర్నీ ఉత్తరకొరియా పర్యటనవల్ల యిక్కడి సంతృప్తి పెల్లడింపబడుతున్నది.

గుంటూరు - గుంతకల్ రైలుమార్గం పునరుద్ధరణ

విజయవాడ, మే 28

గుంటూరు - గుంతకల్ మధ్య గుంటూరు - గదగల్ మధ్య యిటీవలి తుపాను. వరదల ఫలితంగా దెబ్బతిన్న రైలు మార్గాలు నేటి నుండి పునరుద్ధరించి బడ్డాయని దక్షిణ మధ్య రైల్వే డివిజనల్ ఆఫీసు నేడొక ప్రకటన చేసింది.

శ్రీ ఫక్రుద్దీన్ విదేశ పర్యటన

న్యూఢిల్లీ, మే 28

బ్రిటన్, హంగరీ, రష్యాలలో 15రోజుల పాటు పర్యటించేందుకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ నేడు ఇక్కడి నుండి లండన్ వెళ్ళారు.

ఆయా దేశాలలో పర్యటించేటప్పుడు శ్రీ అహ్మద్ ఆయా ప్రభుత్వాలతో పారిశ్రామిక సహకారం, సంయుక్త ఒప్పందాలు, సాంకేతిక విజ్ఞానంలో పాలుపొందడం వగైరాలను గురించి చర్చిస్తారు.

మే 29 నుండి జూన్ 3 వరకు లండన్‌లో పర్యటన కాలంలో బ్రిటన్ విదేశ వ్యవహారాల, వాణిజ్యాల స్టేట్ మంత్రి వగైరాలను కలుసుకుంటారు.

బ్రిటన్ సహకార స్వభావం అవకాశాలతో పాటు, బ్రిటన్ పారిశ్రామికాభివృద్ధి సహకారంలోను, కామన్ మార్కెట్, పాకిస్తాన్ సమస్యలతోను చర్చిస్తారు. శ్రీ అహ్మద్ జూన్ 3 నుండి 7 వరకు హంగరీలో పర్యటిస్తారు. ఆ దేశంలో హంగరీ - భారతదేశ సహకారం గురించి ఆయన చర్చిస్తారు.

జూన్ 8 నుండి 12 వరకు మాస్కోలో పర్యటనకాలంలో అణు విద్యుత్ ఉత్పత్తిలోనే 3 వ దశకు చేరిన సోవియట్ ఎగుమతుల గురించి ఉభయులేగా సహకారం గురించి చర్చిస్తారు.

పన్నులు లేకుండా సరిహద్దు దాటారనే కారణంతో ఇద్దరు అమెరికా ప్రయాణీకులను కోపంగా ప్రభుత్వం అరెస్టు చేసింది.

మల్లాపురం వ్యతిరేక ప్రదర్శన

సర్వోదయ నాయకుడు కేలప్పన్ పిలుపు

కాలికట్, మే 28

మల్లాపురంజిల్లా ఏర్పాటు చేయాలనే కేరళ ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమానికి తయారు కావలసిందిగా ప్రముఖ సర్వోదయ నాయకుడు శ్రీ కె. కేలప్పన్ నేడు ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

మల్లాపురంజిల్లా ఏర్పాటు కేరళ సేవాకు యావద్భారతానికి బలహీనపర్చుతుందని ఆయన అన్నారు.

ఈ పుర్వకుంలో జనసంఘాలను నిర్మించడమేగాక పన్నుల వసూళ్ళకూడా వుండాలని ఆయన పేర్కొన్నారు.

జనసంఘ్ ఏర్పాట్లు

మల్లాపురం జిల్లా ఏర్పాటుకు వ్యతిరేకంగా భారతీయ జనసంఘం తీవ్ర కార్యక్రమ పోరాటం జరుపుతుందని రాష్ట్ర జనసంఘ్ కార్యదర్శి శ్రీ రాజగోపాలన్ నేడిక్కడ పత్రికావారితో చెప్పారు.

ఈ ఉద్యమం గురించి నేడు విజయ వ్యతిరేక సమితి మే 30 న సమావేశమై తుది నిర్ణయాలు చేస్తుందని ఆయన చెప్పారు.

వెనుకబడిన ప్రాంతం గానున్న తీరప్రాంతాన్ని ఏర్పాటు చేస్తున్నామనీ సంబంధిత పాడ్ చెప్పిన విషయాన్ని రాజగోపాలన్ త్రోసిపుచ్చారు.

దీనికంటే వెనుకబడిన ప్రాంతాలున్నాయని అయితే వీటిని ఒక జిల్లాలో పొందుపర్చలేదని ఆయన చెప్పారు.

మద్రాసులోగల రాష్ట్రపతికి ముఖ్యమంత్రి పంపిన ప్రత్యేక జిల్లా ఏర్పాటుపై వ్యతిరేకంగా భారతీయ జనసంఘం తీవ్ర కార్యక్రమాన్నిస్తుందని ఆయన అన్నారు. ఇది ఎప్పటికీ జరగలేదని ఆయన అన్నారు. పిల్లలు తీసివేత తీసుకుంటున్నట్లు ఆయన అభిప్రాయపడ్డారు.

'రాజకీయ విభజన కాంగ్రెసు పన్నిన కుట్రలో భాగం'

శ్రీ మధులిమాయే విమర్శ

పాట్నా, మే 28

కాంగ్రెసు యువజన విభాగం రాజకీయ విభజన జరగనుందని చెప్పడం ప్రమాదకరం. ముఖ్యంగా ప్రతిపక్ష పార్టీలను గందరగోళ పర్చి లాభ పడడానికి కాంగ్రెసు చేస్తున్న ప్రచారమేనని సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ మధులిమాయే నేడిక్కడ చెప్పారు.

ఇలాంటి వాదనలు అర్థంలేనివి. నిత్యకృత్యము అని ఆయన అన్నారు. దీనివల్ల శీఘ్ర ప్రమాదంలేదు పున్నదని ఆయన చెప్పారు. కాంగ్రెసు విభజనకు బదులు కాంగ్రెస్ ప్రతిపక్షాలను దీర్ఘకుట్రదని ఆయన అన్నారు.

ప్రజాస్వామ్య ఇండియా. ఉన్నప్పటికి మొరార్జీ దేశాయి కాంగ్రెస్ లో రాజకీయ విభజన జరగక లేదని విస్పష్టంగా ప్రకటించినప్పటికీ శ్రీ బలరాజ్ మధోక్ (జన) శ్రీ దినేష్ గుప్తా (కమ్యూ) లాంటి వ్యక్తులు కాంగ్రెసులో రాజకీయ విభజన ప్రారంభమైందని చెప్పడం కాంగ్రెస్ వారి వలలో పడకుండాగా మరేమిటని ఆయన ప్రశ్నించారు.

కాంగ్రెస్ లో యంగ్‌టర్కులను గురించి చెబుతూ శ్రీ మధులిమాయే శ్రీ చంద్రశేఖర్, శ్రీ మోహన్ ధారియాలు తాళ్ళపాడ బంధాలు వేసుకున్న కపోతరాజులుగా వ్యాఖ్యానించారు.

వారు కొంతదూరం వెళ్ళగలరు. అయితే తమ నాయకుడు ఆదేశిస్తే లొంగిపోగలరని కూడా శ్రీ లిమాయే అన్నారు.

రాష్ట్రపతి ఎన్నిక సమస్యను ఒకముఖతగాదాగా ప్రధాని చేయడంపట్ల శ్రీ లిమాయే విమర్శించారు.

శ్రీమతి గాంధీ వలలో పడకుండా ప్రతి పక్షాలన్నీ ఐక్యంగా వుండి, రాష్ట్రపతి సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు.

ఇటలీలో శ్రీ నిజలింగప్ప చర్చలు

రోమ్, మే 29

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప ఇటలీ రాజకీయ నాయకులతో నిన్నచర్చలు జరిపారు.

శ్రీ నిజలింగప్పవెంట కాంగ్రెసుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. డి. శర్మ వున్నారు.

బెల్గ్రేడు పర్యటన అనంతరం మొన్న యిక్కడికి వచ్చిన శ్రీ నిజలింగప్ప మొట్టమొదట ఇటలీ సోషలిస్టుపార్టీ డిప్యూటీ కార్యదర్శిని కలుసుకున్నారు. దిగువసభ స్పీకర్‌నుకూడా కలుసుకున్నారు.

సోవియట్ యుగోస్లావియాల మధ్య ఒప్పందం

వాణిజ్యవాణిజ్యాలు పెరుగుతాయి

బెల్గ్రేడ్, మే 28

పరస్పరం జరిగింగ వాణిజ్య వాణిజ్యాలు సోవియట్ యుగోస్లావియా, సోవియట్ యూనియన్‌లు అంగీకరించాయని విస్తృత సమావేశాల ద్వారా తెలుస్తున్నది.

మే 14 న యుగోస్లావియా అధ్యక్షులు టిటో, సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీసభ్యులు సోవియట్ రాయబారి ఇవాన్ బెండ్రికోవ్‌ల మధ్య జరిగిన చర్చల్లో ఒప్పందం కుదిరినట్లు తెలుస్తున్నది.

మాస్కోలో చర్చలు జరిపిన అనంతరం ఈయన తిరిగి బెల్గ్రేడ్ వచ్చారు.

ఉభయదేశాల మధ్య సిద్ధాంత భేదాలు వాణిజ్యాలు అంతం చేయాలని ఏప్రిల్ 30 న మార్షల్ టిటో చేసిన విజ్ఞప్తికి సోవియట్ నాయకులు యిచ్చిన సుముఖమైన జవాబుకు బెండ్రికోవ్ టిటోకు అందచేశారని తెలుస్తున్నది.

అందరు బుక్ సెల్లర్సుకు

"శ్రీ గిరిజా గైడ్సు"

కాలాలిక సేల్స్ డిపో

గత సంవత్సరము వలెనే ఈ సంవత్సరము కూడా రకరకాలతో ప్రారంభించినాము.

శ్రీ గిరిజాదాజీ పబ్లిషర్సు

విజయవాడ-1

నెలవారీ 15 రూపాల లేక పద్దతిని స్టాండర్డ్ జపాన్ మోడల్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్ ఆల్‌వర్ల్డ్ 8 బాండ్ 8 ట్రాన్సిస్టర్స్ డబల్ స్పీకర్ విలువ రు.80/- అనుకున్నప్పుడు అందు మైన 60 పర్సెంటైతో అన్ని గ్రామాలకు పట్టణాలకు పంపబడును. వ్రాయండి

TOKYO AGENCIES (VAV)
Post Bag No. 11, NEW DELHI-1

వెలువడింది

ప్రగతి

సచిత్రవార పత్రిక

నవలలు | 6-6-69 సంచిక | కథలు

చిల్లరదేవుళ్ళు | మహాకవి శ్రీశ్రీ | మంచుదెబ్బ

సమత | జాబులు - జవాబులు | గూటిపక్షి

ఇంకా కవిత, కార్టూన్లు, వ్యాసాలు, సినిమా రంగం, చిన్నారిలోకం మొదలగు శీర్షికలతో వెలువడింది.

చేను-కంచె-కాపరి

నేడే మీ కాపీ మీ సమీపంలోని ఏజెంటు దగ్గర తీసుకోండి

త్వరలో ప్రారంభం

కాటమరాజు కథ

(నాటకం)

రచన: ఆరుద్ర

FOR ALL MEN AND FOR ANY PEN

Sulekha SPECIAL
బ్లూ - బ్లాక్ ★ రాయల్ బ్లూ
బ్లాక్ ★ బ్రౌన్

Sulekha EXECUTIVE
పర్మనెంట్ బ్లూ - బ్లాక్, నేవీ బ్లూ
సూపర్ బ్లాక్, వాషబుల్ రాయల్ బ్లూ
మీరు కోరే ఇంకులన్నీ

Sulekha GENERAL
బ్లూ - బ్లాక్ ★ బ్లాక్
రాయల్ బ్లూ ★ బ్లూ
గ్రీన్ ★ వైలెట్

మీకు నచ్చినదాన్ని దేనినైనా ఎన్నుకోండి

సులేఖ పర్కర్ లిమిటెడ్,
సులేఖ పార్క్,
కలకత్తా - 32.

Progressive/SW.39

నావలె సిగరెట్లు త్రాగేవారు ప్రతిరోజూ 3 కోట్ల సిగరెట్లను త్రాగి ఆనందించడానికి ఆ సిగరెట్లలోవున్న ప్రత్యేకత ఏమిటి?

చార్మినార్ రుచియే దీనికి కారణమన్నది విదితమే!



ఏమను నిజం! లక్షలాది పొగత్రాగేవారు రోజు కొక్కంటికి 3 కోట్ల దాకా—అంటే నెలకు 100 కోట్ల దాకా—చార్మినార్ సిగరెట్లను త్రాగుతున్నారు.

దీనికి కారణం చార్మినార్ ప్రత్యేకమైన రుచి కలిగివుండడమే.

అప్పటికి నేలిరకం పొగాకులను, అతి జాగ్రత్తగా కలిపి, నలుపులే అతి జాగ్రత్తగా పనిచేసేటందుకే దానితోనే చార్మినార్ సిగరెట్లు తయారుచేయబడి తున్నందుచే వాటి కంత రుచి చేకూరింది.

ఈ కారణంతో ఇండియా మొత్తంలో లక్షలాది సిగరెట్లు త్రాగేటప్పుడు చార్మినార్ సిగరెట్లను త్రాగుతూ, దాని రుచిని ఆనందిస్తారు మరి!

చార్మినార్ రుచియే అది ఇండియాలోకెల్లా ఎక్కువగా అమ్ముడుపోయే సిగరెట్టు కావడానికి కారణం.

30 పైసలకు 10

VSC-C-4 TEL

మీ అభిమాన నటుడు హీరోకృష్ణ ప్రధానముగా ద్విపాత్రలను ఎంతో చాకచక్యంతో పోషించిన మహత్తరమైన అపరాధ పరిశోధక చిత్రం

3 వారం

రవిచిత్ర ఫిల్మ్సు

టక్కరిదొంగ చక్కనిచుక్క

నిర్మాత పై.వి.రావ్
దర్శకత్వం కె.ఎస్.ఆర్.దాస్
మాటలు మహారథి
సంగీతం సత్యం
ఫొటోగ్రఫీ ఎస్.ఎస్.లాల్
ఆర్ట్ చలం

పూర్ణాలక్ష్మి

NAVRANG

విశాలాంధ్ర విద్యాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ : టి. వెంకటేశ్వరరావు. ఎడిటర్: వేమూలపల్లి శ్రీకృష్ణ. ముద్రణ : పద్మకుంజ ఆఫ్‌సెట్ ప్రింటర్స్, విజయవాడ-4.